నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 256 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 5 గురువారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# భర్త వేధింపులకు బలై పోయిన సుమలత

- శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీలో మహిళ అనుమానాస్పద మృతి
- అంత్యక్రియల్లో నాటకీయ పరిణామాలు
- కట్టుకున్న భర్తే కొట్టి చంపాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- రంగంలోకి దిగి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు
- అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు
- మహిళ భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు





రాజేంద్రనగర్, డిసెంబర్ 4(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఓ వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అయితే కట్టుకున్న భర్త ఆమెను కడతేర్చాడని మహిళ కుటుంబ సభ్యులు శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అంత్యక్రియల సమయంలో నాటకీయ పరిణామాల మధ్యన రంగంలోకి దిగిన పోలీసులు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. మరోవైపు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతురాలి భర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. శంషాబాద్ ఆర్జిఐఏ సీఐ బాలరాజు కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని డబిల్ గూడ ప్రాంతానికి చెందిన సుమలత (33) కి 11 కీళ్ల క్రితం శంషాబాద్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీకి చెందిన సాయికుమార్ తో వివాహం జరిగింది.ఇరు కుటుంబాల అంగీకారం మేరకు 16 తులాల బంగారం తో పాటు ఇతర కట్న కానుకలు సమర్పించి కూతురు పెళ్లిని ఘనంగా జరిపించారు సుమలత కుటుంబ సభ్యులు. కొంతకాలం పాటు వీరి కాపురం అన్యోన్యంగా సాగింది. ఈ క్రమంలో సుమలత సాయికుమార్ దంపతులకు ఇద్దరు ఆడ పిల్లలు జన్మించారు. అయితే గత కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య కుటుంబ తగాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి సుమలత అనుమానాస్పద స్థితిలో కన్ను మూసింది. అయితే మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో సుమలత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిన భర్త సాయికుమార్... సుమలతకు కడుపునొప్పి వచ్చిందని, ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు సమాచారం అందించాడు. అయితే మరునాడు బుధవారం ఉదయం ఫోన్ చేసి సుమలత చనిపోయినట్లుగా మరో మరో మన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. దీంతో కుటుంబ సభ్యులు కూతురు చనిపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తూ అంత్యక్రియలకు హాజరయ్యారు. అయితే అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలో సుమలత ఒంటిపై తీవ్ర గాయాలు ఉండడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు... అంత్యక్రియలను అడ్డుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అయితే సుమలత భర్త సాయికుమార్ వ్యసనాలకు బానిసై తాము కఠినంగా సమర్పించిన బంగారం మొత్తం అమ్ముకోవడం తో పాటు సొంత ఇల్లు సైతం అమ్మేసుకున్నాడని సుమలత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటినుండి ఎయిర్పోర్ట్ కాలనీలో అద్దె గదిలో నివాసమంటూ అదనపు కట్నం కోసం సుమలతను శారీరకంగా మానసికంగా వేధించసాగాడని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కట్టుకున్న భర్తే అదనపు కట్నం కోసం సుమలతను కొట్టి చంపాడని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలు సుమలత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు వరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు ప్రకటించారు.

**• పోలీసులు అదుపులో సాయికుమార్...!**

కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సుమలత భర్త సాయికుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. సుమలత ఒంటిపై గాయాలు ఉండడం, కుటుంబ సభ్యుల ఆరోపణల నేపథ్యంలో సాయికుమార్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు... వివిధ కోలాల్లో విచారణ సాగిస్తున్నారు.

# మణికంఠుడి సన్నిధికి వడివడిగా అడుగులు వేస్తున్న కాటేదాన్ అయ్యప్ప స్వాములు

- తమిళనాడు చేరుకున్న కాటేదాన్ అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర
- 32 వ రోజుకు చేరుకున్న స్వాముల మహా పాదయాత్ర





రాజేంద్రనగర్, డిసెంబర్ 4(నగరనిజం ప్రతినిధి):మణికంఠుడి శరణ కోరుతూ కాటేదాన్ నుండి మహా పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప స్వాముల బృందం బుధవారం నాడు తమిళనాడు కు చేరుకుంది. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను దాటుకుంటూ అయ్యప్ప స్వాముల బృందం తమిళనాడులోని దుండిగల్ కు చేరుకున్నారు.దీంతో అయ్యప్ప స్వాములు చేపట్టిన మహా పాదయాత్ర బుధవారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని కాటేదాన్ ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములు రమేష్ రెడ్డి గురుస్వామి, నర్సిరెడ్డి గురుస్వామి, వెంకటేష్ సాగర్ గురుస్వామి, కిషోర్ స్వామి, కొండల్ స్వామి, సురేందర్ రెడ్డి స్వామి, ప్రవీణ్ స్వామి, నాగరాజ్ స్వామి, శంకర్ స్వామి, వేణుగోపాల్ స్వామి ఒక బృందం గా ఏర్పడి గత నెల రోజుల క్రితం కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుండి శబరిమల క్షేత్రానికి మహా పాదయాత్రగా బయలుదేరారు. అయ్యప్ప మాలధారణతో కఠోర దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు ప్రతి ఏటా పాదయాత్రగా బయలుదేరి శబరిమలకు వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో నెలరోజుల క్రితం కాటేదాన్ నుండి పాదయాత్ర మొదలుపెట్టిన అయ్యప్ప స్వాముల బృందం... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మీదుగా పాదయాత్ర సాగిస్తూ బుధవారం నాడు తమిళనాడు రాష్ట్రంలోకి ప్రవేశించారు. తమిళనాడు లోని దుండిగల్ లో పాదం మోపిన అయ్యప్ప స్వాముల బృందం....అయ్యప్ప స్వామిని తలుచుకుంటూ పవిత్ర శబరిమల క్షేత్రానికి వడి వడిగా అడుగులు వేస్తున్నారు. జనవరి 14 మకర సంక్రాంతి నాటికి మణికంఠుడి దివ్య జ్యోతిని దర్శించుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని అయ్యప్ప స్వాములు వేగంగా కదులుతున్నారు. మరోవైపు 32 రోజుల మహా పాదయాత్రను దిగ్విజయవంతంగా పూర్తి చేసుకొని బుధవారం నాడు తమిళనాడు లోని దుండిగల్ కు చేరుకున్న కాటేదాన్ అయ్యప్ప స్వాముల బృందాన్ని రాజేంద్రనగర్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన నేతలు సోమ శ్రీనివాస్ గుప్తా, మల్లేష్, జగన్, రాజు కలుసుకున్నారు. ఈ మేరకు అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర ఏ విధంగా జరుగుతోంది, వారి యోగక్షేమాలను గూర్చి స్వాముల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం బిక్ష అనంతరం తమిళనాడు నుండి కేరళ వైపు బయలుదేరిన అయ్యప్ప స్వాముల బృందానికి వీరు శుభాకాంక్షలు తెలిపారు. మహా పాదయాత్ర దిగ్విజయవంతంగా పూర్తి కావాలని వారు ఆకాంక్షించారు.

## “ప్రపంచ నేల దినోత్సవం”






# యువత స్వయం శక్తితో పైకి రావాలి - కాంగ్రెస్ నేత నీరటి రాజు ముదిరాజ్

- మదనపల్లి పాత తండా వద్ద నూతన బేకరీ ని ప్రారంభించిన నీరటి రాజు ముదిరాజ్





రాజేంద్రనగర్, డిసెంబర్ 4(నగరనిజం ప్రతినిధి):నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో పైకి రావాలని శంషాబాద్ మండల్ కాంగ్రెస్ సీనియర్ నేత నీరటి రాజు ముదిరాజ్ సూచించారు. విద్యావంతులైన యువత స్వయం ఉపాధి పై దృష్టి సారిస్తుండడం అభినందనీయమన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి పాత తండా వద్ద కొడావత్ నరేష్ నాయక్ అనే యువకుడు నూతనంగా ఏర్పాటుచేసిన బేకరీ ని బుధవారం నాడు నీరటి రాజు ముదిరాజ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాజు ముదిరాజ్.... యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుస్తూ జీవితంలో పైకి రావాలని పిలుపునిచ్చారు. సమయం ఎంతో విలువైనదని, అందువల్ల యువత తమ కాళ్లపై తాము నిలబడడానికి స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు. నేటి సమాజంలో విద్యావంతులైన చాలామంది యువకులు ప్రైవేటు రంగంలో రాణిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ తరుణంలో మదనపల్లి పాత తండాకు చెందిన కొడావత్ నరేష్ నాయక్ స్వయం శక్తితో పైకి రావడానికి బేకరీని ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని నీరటి రాజు ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలిపిన రాజు ముదిరాజ్.... వ్యాపార రంగంలో రాణించాలని ఆశీర్వదించారు.

- **నీరటి రాజును ఘనంగా సన్మానించిన నరేష్ నాయక్**

బేకరీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నేత నీరటి రాజు ముదిరాజ్ ను బేకరీ యజమాని నరేష్ నాయక్ తో పాటు పలువురు యువకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ర

## “ప్రపంచ నేల దినోత్సవం”




# అత్తాపూర్ దేవాలయ భూములను పరిరక్షించాలి

## - బీజేపీ సీనియర్ నేత ఉమామహేశ్వరి రెడ్డి-

**ఆలయ భూములను కాపాడాలంటూ ఎండోమెంట్ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట శ్రీ దుర్గామాత ఆలయ సేవాసమితి, రాష్ట్రీయ వానరసేన ఆందోళన**

**కమీషనర్ కు వినతిపత్రం అందజేత**






రాజేంద్రనగర్, డిసెంబర్ 4(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధి అత్తాపూర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ భూములను పరిరక్షించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతమవుతుంటే అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆమె మండిపడ్డారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి చెందిన 52 ఎకరాల భూమిని కాపాడాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట శ్రీ దుర్గా మాత ఆలయ సేవాసమితి, రాష్ట్రీయ వారాల సేన ఆధ్వర్యంలో ఆందోళనలో చేపట్టారు. ఎండోమెంట్ భూములను కాపాడాలని ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉమామహేశ్వరి రెడ్డి... దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల విలువచేసే దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని ఆమె మండిపడ్డారు. అత్తాపూర్ పరిధిలోని చారిత్రక శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన 52.23 ఎకరాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఉమామహేశ్వరి రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన ఆలయ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే దేవాదాయ శాఖ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఉమామహేశ్వరి రెడ్డి డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే కోట్లాది రూపాయల విలువచేసే దేవాదాయ శాఖ భూములు మాయం అవుతున్నాయని ఆమె విమర్శించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని ఆమె తీవ్రంగా హెచ్చరించారు.ధర్నా అనంతరం అత్తాపూర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన 52.23 ఎకరాల దేవాలయ భూములతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎండోమెంట్ కమీషనర్ కు వినతి పత్రం అందజేశారు.

# పేట జిల్లా రెడ్డి సంఘం ప్రెసిడెంట్ వై.వెంకట్రామారెడ్డికి ఘన సన్మానం



నారాయణపేట, డిసెంబర్ 4, (నగర నిజం ): నారాయణపేట జిల్లా రెడ్డి సంగం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ధన్వాడ సింగిల్ విండో అధ్యక్షుడు, మరికల్ మండలం పుట్టగడ్డ అప్పంపల్లి గ్రామానికి చెందిన ఎల్లన్నగారి వెంకట్రామ్ రెడ్డి గారిని మరియు వారి సతీ మని శ్రీమతి ఎల్లన్నగారి నారాయణమ్మగారిని సన్మానించిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి, ఎల్లన్నగారి కృష్ణా రెడ్డి, బండగొండ అనంత్ రెడ్డి, వేముల నర్శిమ్మ రెడ్డి, తుపుడ ఆంజనేయరెడ్డి,తీలేటి ఆంజనేయరెడ్డి,కొల్లంపల్లి గోపాల్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# మరికల్ మండల ఎస్ఐగా బాధ్యతల స్వీకరించిన ఏమ్. రాము

**పేట జిల్లా ఎస్పీని కలిసిన మరికల్ ఎస్సై**



నారాయణపేట,డిసెంబర్ 4,( నగర నిజం ):నారాయణపేట జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఏమ్.రాము బుధవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇతను ఇంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా విఆర్ నుండి బదిలీపై మరికల్ ఎస్ హెచ్ ఓ గా రావడం జరిగింది. ఇంతకుముందు మరికల్ ఎస్హెచ్ఓ గా ఉన్న మురళి నారాయణపేట విఆర్ కు బదిలీ అయ్యారు.మరికల్ నూతన ఎస్ఐగా ఏమ్.రాము బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారిని పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపి మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా మరికల్ నూతన ఎస్సై రాము మాట్లాడుతూ... మరికల్ మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని తెలిపారు. అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం:ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇ వి ఎం ల స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.బుధ వారమునాడు స్తానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఇ వి ఎం ల స్ట్రాంగ్ రూమ్ దగ్గర పూర్తి బద్రత, పోలీస్ బందోబస్తు వీటన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.చుట్టూ పరిసరాలను పరిశీలించి అక్కడున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు.త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ సిబ్బంది కి ఆదేశించారు. రిజిస్టర్ లను తనిఖీ చేసి రిజిస్టర్ లో సంతకాలు చేశారు.కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర,తహసిల్దారు లక్ష్మి నారాయణ , ఎన్నికల విబాగం నేహామత్ అలీ, ఉన్నారు.?

# ప్రశాంతంగా ముగిసిన నాస్ పరీక్ష

**జిల్లా విద్యాధికారి రేణుకా దేవి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం :వికారాబాద్ జిల్లాలో బుధవారం నాడు నిర్వహించిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, కేజీబీవీ మరియు ఎయిడెడ్ మొత్తం 105 పాఠశాలలో 3, 6, 9 తరగతులకు నిర్వహించడం జరిగిందని 3వ తరగతిలో మొత్తం 37 పాఠశాలల్లో 763 విద్యార్థులు, 6వ తరగతిలో 32 పాఠశాలల్లో 763 మంది విద్యార్థులు అలాగే 9వ తరగతిలో 36 పాఠశాలలకు గాను 969 విద్యార్థులు పరీక్షలను తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో అలాగే సీబీఎస్ఈ బోర్డు ద్వారా ప్రతి పాఠశాలకు నియమితులైన నాస్ పరీక్ష పర్యవేక్షకులు మరియు ఫీల్డ్ ఇన్విస్టిగేటర్ల ఆధ్వర్యంలో నాస్ పరీక్షను విద్యార్థులు రాయడం జరిగిందని ఇట్టి పరీక్ష జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ , అడిషనల్ కలెక్టర్లు, జిల్లా అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు తాను కూడా పర్యవేక్షించడం జరిగిందని నాస్ పరీక్ష ప్రశాంతంగా అందరి సహకారంతో నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాధికారి జి. రేణుకా దేవి తెలియజేయడం జరిగింది.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకులాలను సందర్శించిన కార్యక్రమం



జగదేవపూర్ మండలం, డిసెంబర్, 4,(నగర నిజం): బిఆర్ఎస్పార్టీ పిలుపు మేరకు జగదేవపూర్ మండలంలో గల కస్తూర్బాగాంధీ పాఠశాల మరియు గురుకుల పాఠశాలలను బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలకు వెళ్లిన విద్యార్థులతో మాట్లాడి వారు చెప్పినటువంటి విషయాలు తరగతులు ప్రారంభించి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు కాస్మోటిక్ చార్జెస్ గాని. బూట్లు గాని. డ్రెస్సులు గాని. బెడ్ షీట్లు గాని ఇవ్వలేదు. రోజు మెనూ ప్రకారం పాటించవలసిన ఉదయం పూట ఇడ్లీలు చాలీచాలనట్లుగా పెట్టడం జరుగుతుందని అన్నారు. మధ్యాహ్నం పూట అన్నం లో సరిగా నాణ్యతలేని ఆహారం పెట్టడం వలన సగం కడుపుకె అన్నం తినడం జరుగుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులకి ఫ్యాన్లు గాని. బాత్రూం డోర్స్ కానీ సరిగా ఉండడం లేదని విద్యార్థులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. వారి కోరిక మేరకు మేము కూడ ప్రత్యక్షంగా పాఠశాలలో అన్ని ప్రదేశాలు లు సందర్శించి చూడడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జింకల పర్వతాలు యాదవ్,జంగిడి కమలాకర్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా సంవత్సరం కావస్తున్న ఇంతవరకు కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి దుస్తువులు. బూట్లు. బెడ్ షీట్స్ వాడటం జరుగుతుందని అన్నారు. కొత్తగా వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థిలకి బెడ్ షీట్స్. బూట్లు. దుస్తులు ఇవ్వడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ విద్యార్థులపై మైనార్టీ విద్యార్థులపై ఇంత చిన్నచూపు ఎందుకు చూపిస్తున్నారు దాని కారణం తెలపాలని కోరారు.మీ ప్రజా పరిపాలన విజయోత్సవాలు కాదు మీ మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ గురుకులంలో సందర్శించినట్టయితే వారి బాధలు తెలుస్తాయి అని ,పేద విద్యార్థులు గురుకులాల్లో చదువుకుందామని పోతే భయాందోళనకు గురికావాల్సి వస్తుందని అన్నారు .కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు హాస్టల్లో సన్నబియ్యంతో మంచి పౌష్టికాహారం అందించి పేద విద్యార్థుల మన్ననలు పొందారు కాని ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న విద్యార్థుల పరిస్థితి అధ్వానంగా మారింది. ఇప్పటికైనా విద్యాశాఖను ఏర్పాటు చేసి ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ, గురుకలలో చదువుతున్న పేద విద్యార్థిలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు ఏర్పుల మహేష్,సాగర్,కనకయ్య,రాజు,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**మరికల్ మండల తాసిల్దార్ మహమ్మద్ జమీల్**



నారాయణపేట, డిసెంబర్ 4,( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని చిత్తలూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మరికల్ మండల తాసిల్దార్ మహమ్మద్ జమిల్ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో గల బియ్యాన్ని పరిశీలించారు. మండల తాసిల్దారు వెంట మండల ఆర్ఐ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డ్ లోని హౌసింగ్ బోర్డ్, భరత్ నగర్ కాలనీలో తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

**మున్సిపల్ చైర్మన్ ఎన్ సి. రాజమౌళి గుప్తా మరియు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య బేసిల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో**




గజ్వేల్ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 4,(నగరనిజం): మున్సిపల్ 18వ వార్డ్ లో నిర్వహించిన తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం బేసిల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో చైర్మన్ మాట్లాడుతూ చెత్త సేకరణ లో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వాళ్ళ కలిగి ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమ దానం చేయాలని, తడి పొడి చెత్తను వేరు చేసి ప్రతి రోజు వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని తెలిపారు. తడి పొడి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కీ కృషి చేయాలని అన్నారు. అలాగే చెత్తను రోడ్డు మీద కానీ మొరిలో కాలువలో, వార్డ్ లలో కాలి ప్రదేశంలో కానీ వేయరాదని అలా వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిడడానికి కృషి చేయాలని సందర్భంగా కోరారు. అలాగే తడి చెత్త పొడి చెత్త చక్కగా వేరు చేసిన వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువులను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, హౌసింగ్ బోర్డు అధ్యక్షులు తిరుపతి రెడ్డి, నాయకులు మల్లేశం గౌడ్, రాజారామ్, మహబూబ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అర్చకులు శేషం శ్రీనివాస్ గారు, అతేల్లి శ్రీనివాస్, ఆర్ పి పద్మ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రజా విజయోత్సవాలలో భాగంగా అడవుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

**అడవిలో నేచర్ వాక్ చేసిన విద్యార్థులు**
**అడవుల విశిష్టత ప్రాముఖ్యతను వివరించిన అటవీ శాఖ అధికారి**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం :తెలంగాణ ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశానుసారం బుధవారం నాడు వికారాబాద్ జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో 300 మంది వివిధ పాఠశాలల విద్యార్థులతో అటవీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా మొదటగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయం నుంచి అడవిలోకి విద్యార్థులతో నేచర్ వాక్ నిర్వహించడం జరిగింది. అడవిలో అధికారులు విద్యార్థులకు రకరకాల చెట్లను చూపిస్తూ వాటి వల్ల ఉండే ఉపయోగాలు, చెట్ల పెంపకం, చెట్లు లేకపోవడం వల్ల జరిగే నష్టాలు, అడవుల సంరక్షణ మరియు చెట్లు పెంచే విధానాలు క్షుణ్ణంగా వివరించడం జరిగినది.పెరుగుతన్న జనాభా దృష్ట్యా భారత దేశం లో అడవుల సంరక్షణపై విద్యార్థులు, యువత దృష్టి కేంద్రీకరించాలని జిల్లా అటవీశాఖ అధికారి అన్నారు.అలాగే విద్యార్థులతో అధికారులు ముఖాముఖి నిర్వహించి వాళ్ళు ఏం తెలుసుకున్నారు అని అడిగి తెలుసుకోవడం, దీనికి విద్యార్థులు ఎంతో చురుగ్గా సమాధానాలు ఇవ్వడం జరిగింది. జిల్లా అటవీ క్షేత్ర అధికారి మాట్లాడుతూ అనంతగిరి అడవుల యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ చెట్ల పెంపకానికి మరియు అడవుల సంరక్షణకు వివిధ సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి శ్రీ జ్ఞానేశ్వర్ వికారాబాద్ అటవీ క్షేత్ర అధికారి కే శ్యామ్ కుమార్ , ధారూర్ అటవీ క్షేత్ర అధికారి బి.రాజేందర్, వివిధ పాఠశాల అధ్యాపకులు మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పేదల మధ్య నా పుట్టిన రోజు...

**- పుట్టినరోజు సందర్భంగా ఒకరి కడుపు నింపడం అదృష్టంగా భావిస్తున్నా...**
**- తన పుట్టినరోజు సందర్భంగా ఫుడ్ ప్యాకెట్లు పంచిన బొడ్డు నందీశ్వర్ రెడ్డి...**







వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం : వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం ఎన్కతలకు చెందిన బొడ్డు నందీశ్వర్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ పట్టణం లో ఆకలితో అలమటిస్తున్న పేదలకు తన పుట్టినరోజు సందర్భంగా ఒక పూట భోజనాన్ని పంచారు. యాచకులకు, నిరాశ్రయులకు భోజనాలు వడ్డించారు.ఈ ప్రాంతంలో ఉన్న నిరాశ్రయుల మధ్య తన పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం నిజంగా నా అదృష్టం, ఏమి పెట్టి కొనుక్కున్న ఈ ఆనందం దొరకదని, చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇదిలా ఉంటే ఈ కాలంలో యువత పుట్టినరోజులు పేరిట జల్సాలు చేసుకుంటూ తిరుగుతున్నారు కానీ ఇలా ఒకరి కడుపు నింపడం తన పుట్టినరోజు సందర్భంగా చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పవన్, కిరణ్, శివ, లింగం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఆర్థికంగా ప్రోత్సహించడం అభినందనీయం

**మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం :దివ్యాంగులం అయినప్పటికీ మేము కూడా ఎందులోనూ తక్కువ కాదు అనే మనోధైర్యంతో కష్టపడి చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న దివ్యాంగులను డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు ఆర్థికంగా ప్రోత్సహించడం అభినందనీయం అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధవారం నాడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని వికారాబాద్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎర్రవల్లి జాఫర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ దేవి, జిల్లా కోఆర్డినేటర్ రామేశ్వర్, వికలాంగుల సంఘం నాయకులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అలరించిన సాంస్కృత సారథి కళాకారులు



నారాయణపేట,డిసెంబర్4,(నగర నిజం):ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈరోజు బుధవారం ఉదయం దామరగిద్ద మండలంలోని బాపనపల్లి మొగల్ మదక మద్దెల బీడు గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సారధి కళాకారులు ప్రజలకు అర్థమయ్యే రీతిలో పల్లె బానిలలో వివరించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న రుణమాఫీ ఆరోగ్యశ్రీ ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని అలాగే రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని మద్దతు ధరకే కొంటున్నారని రైతులు కొనుగోలు కేంద్రాలనే ధాన్యాన్ని అమ్మాలని దళారుల దగ్గరికి వెళ్లి మోసపోవద్దని కళాకారులు ఆటపాటల ద్వారా తెలియజేశారు ఈ మధ్యన గౌరవ ముఖ్యమంత్రి గారు రైతులకు రుణమాఫీని అందజేయడం జరిగింది దాని గురించి కూడా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పంచాయతీ సిబ్బంది మాజీ ప్రజాప్రతినిధులు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్ కిరణ్ నరసింహ బాలయ్య లక్ష్మి అరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరి రక్షిద్దాం

**తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి...**





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని పెద్దముల్ మండలం లో ప్రజా పాలన విజయెత్సవాల్లో భాగంగా 4వ రోజు తాండూరు ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వృక్షో రక్షితి రక్షిత: అని మొక్కలు ప్రతి ఒక్కరు నాటి పెంచితే ఆ మొక్కలే పెరిగి వృక్షాలుగా మారి అవి పర్యవరణాన్ని రక్షిస్థాయని విద్యార్థి విద్యార్థులకు అడవుల యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరు మొక్కలనుపెంచి రక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, టీపీపీసీ ప్రధాన కార్యదర్శి ధారసింగ్,అటవీ శాఖ అధికారులు, మైనింగ్ అధికారి, విద్యార్థి విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెంచాలంటూ ధర్నా



నారాయణపేట, డిసెంబర్ 4,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రం గల ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రయాణికులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాస్ లైన్పార్టీ జిల్లా నాయకులు సలీమ్ డివిజన్ నాయకులు వై.చెన్నప్ప, అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులుకృష్ణయ్య, వై రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకుఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రయాణికుల రద్దీతో ఆర్టీసీ లో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీకతంగా ఉన్నాయి ప్రభుత్వం మూడు వేల బస్సులు అదనంగా ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది కానీ 3000 బస్సుల పునరుద్ధరణ రద్దు చేసింది ప్రజలకు తీవ్రఅ సౌకర్యాలు ఏర్పడుతున్నది. ప్రయాణ ప్రాంగణాల్లో అసౌకర్యాల వల్ల తీవ్ర ఇబ్బందులను దొరుకుకుంటున్నారు ఉచిత బస్సు పథకాన్ని నిరాటంకంగా కొనసాగించాలని బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కమిటీ సభ్యుడు తిరుమలేష్,పీకే రాములు ఎంకప్ప మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4 వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో నూతన అన్నదాన సత్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర ఎమ్మెల్యేకు సన్మానం చేసిన కౌకుంట్ల మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ



డిసెంబర్ 04,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర శాసనసభ్యులుగా గెలుపొంది ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి,శాలువతో ఘనంగా సన్మానించిన కౌకుంట్ల మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పెబ్బేటి గోవర్ధన్ రెడ్డి.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ధ్యేయమే ప్రభుత్వ లక్ష్యం అని రైతులను రాజులుగా చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని,ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచాల పల్లె శివారెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలి

**మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి**



నారాయణపేట, డిసెంబర్ 4, ( నగర నిజం):తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నారాయణ పేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని చర్లపల్లి, కిష్టాపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పలు సమస్యలను, అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలనువెంటనే చెల్లించాలంటూ ఏఐటీ యు సీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ కార్మికుల పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంట కార్మికులకు నేటికీ 11 నెలలు గడిచిన బిల్లు రాలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు వంట సామాగ్రిలను ప్రభుత్వమే అందించాలన్నారు. 11 నెలల నుండి కోడిగుడ్ల బిల్లు రాక అవస్థలు పడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలకు పౌష్టికాహారాన్ని మంచిగ పెట్టాలని చెప్తున్నారు.కావున కార్మికులకు గోసను అధికారులు పట్టించుకోలేక జిల్లా వ్యాప్తంగా మనకి ఇబ్బందులకు గురవుతున్నారు. కావున గత ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీ పదివేల రూపాయలు ఇస్తామనిఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో మాగనూరు మండలంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఫుడ్ పాయిజన్ పేరు మీద 22 సంవత్సరాలు పనిచేసిన కార్మికులను అకస్మాత్తుగా అట్టి కార్మికులను తొలగించినారు. తొలగించిన కార్మికులను వెంటనే వీధిలోకి తీసుకోవాలన్నారు.స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గార్లకు మంత్రి పదవి వస్తుందని నేపథ్యంలో కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు విద్యార్థులతో చెలగటవాడుతూ సరైంది కాదన్నారు. ప్రభుత్వము సిలిండర్లు సామాగ్రిని ప్రభుత్వమే అందజేయాలని అనేక పోరాటాలు చేసిన నేటి వరకు అందించలేకపోయారు. కార్మికుల బిల్లును వెంటనే విధంగా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి చంద్రమ్మ రుకియా బేగం తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సిద్దిపేట జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీగా నియమితులైన దప్పు గణేష్



గజ్వేల్ మండలం, డిసెంబర్, 4,(నగర నిజం): శ్రీగిరిపల్లి గ్రామ యువనేత దప్పు గణేష్ కాంగ్రెస్ పార్టీలో నిరంతరం అలుపెరుగని ఒక కెరటంలా పార్టీ అభ్యున్నత కొరకు పనిచేస్తూ నాయకుల చేత మన్నేలు పొందిన వ్యక్తిగా ఈరోజు అతని గుర్తించి సిద్దిపేట జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రెటరీగా నియమితులైన దప్పు గణేష్ . ఈ సందర్భంగా దప్పు గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో నియమితులు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన కార్యకర్తను గుర్తుంచి, కాంగ్రెస్ పార్టీ ఒక కన్నతల్లి లాగా చూసుకొని సమాజంలో ఎదుగుదల కొరకు ప్రతినిత్యం కృషి చేస్తుందని అన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఎల్లవేళలా పార్టీ కొరకు పని చేస్తూ మంచి గుర్తింపు తెస్తానని పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను . నాపై నమ్మకంతో నాకు సహకరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీ సిద్దిపేట జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రెటరీ దప్పు గణేష్

# ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా నియమించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్, 4,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రజా పాలన సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ కోఆర్డినేటర్ పారిజాత నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ 4వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా ఈదుగాని శివులు ,చీర్ల కృష్ణ ,కొల్లూరి సత్యనారాయణ, సోం నాగరాణి ,దామర్ కుంట సుష్మ , లు నియామకమయ్యారు. ఎన్నికైన వారి తరపున మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కోఆర్డినేటర్ పారిజాత లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈదు గాని శివులు మాట్లాడుతూ వారికి కేటాయించిన పదవులకు న్యాయం చేయాలని ,నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. నర్సారెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు కుల మతాలకు విభేదాలు లేకుండా అర్హులైన వారి అందరికీ అందే విధంగా కృషి చేస్తామన్నారు .అంతేకాకుండా గత పది సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు లేని వారి ప్రభుత్వం నుండి రూపాయి కూడా సహాయం చేయ లేదని, ప్రతిపక్ష పార్టీలు ఈరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అవహేలన చేస్తూ ప్రజలకు అందకుండా అడ్డుపడుతున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు వారి తపనంత రాబోయే స్థానిక ఎన్నికలలో నాలుగు ఓట్ల కోసం ఆరాటం చేస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు నర్సా రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరికీ అందేవిధంగా పనిచేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం అని అన్నారు.

# ఘనంగా చైతన్య యూనివర్సిటీ కళాశాలలో ఓరియంటేషన్ డే




మొయినాబాద్,04(నగర నిజం):ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు క్రమ శిక్షణ, విజ్ఞానంతో ముందుకు వెళ్లినప్పుడు మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తం రెడ్డి, అడ్మినిస్ట్రేట్ డాక్టర్ సాత్వికరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో గల చైతన్య డిమ్స్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యూనివర్సిటీ కళాశాలలో హెల్త్ సైన్స్ బి ఫార్మసీ, అగ్రికల్చర్ ఫిజియోతెరఫీ, నర్సింగ్ విద్యార్థులకు వైట్ కోర్ట్ అనే పేరుతో ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైతన్య డిమ్ టూబి యూనిర్సిటీ క్యాంపస్ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సాత్వికరెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యా, వైద్యరంగంలో అనుబంధంగా ఈ కోర్సులు కొనసాగుతున్నాయని సూచించారు. విద్యతో పాటు వైద్య రంగం ఎంతో అవసరమన్నారు. మానవత విలువలు పాటిస్తు మెరుగైన వైద్య అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. వైద్య అనుభవ రంగాల్లో పని చేసే వారిని దేవుడితో సమానంగా ఆరాదిస్తార'ని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిచ్చిన వారు అయితే ఆరోగ్య పరంగా డాక్టర్లను వైద్యం చేసిన వారిని ఎన్నటికి మరచిపోలేరని దైవాలుగా ఆరాదిస్తార'ని గుర్తు చేశారు. ఈ కోర్సులకు వృత్తికి ఎంతో విలువ ఉందని తెలియజేశారు. క్రమ శిక్షణ అలవర్చుకోని విద్య, వైద్య రంగాల్లో శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్, డీన్ శంకర్ లింగం, సుందర్రామ్, రాజు, గోపినాథ్, జీవన్ చంద్ర, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలూ మొయినాబాద్ ఎం.ఇ.ఓ వెంకటయ్య



మొయినాబాద్,04(నగర నిజం):నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలూ అంటూ ప్రస్తుత సమాజంలో కొత్త ఆలోచన విధానం అవసరం అంటూ మొయినాబాద్ ఎం.ఇ.ఓ వెంకటయ్య శ్రీచైతన్య విద్యార్థులతో అన్నారుశ్రీచైతన్య యాజమాన్యం ప్రతి సంవత్సరం లాగే యెన్ ఎస్ ఎస్ కాంటెస్ట్ లో భాగంగా మొయినాబాద్ విద్యార్థుల చే నాసా కు ప్రాజెక్ట్స్ రిపోర్ట్స్ ను ఈ సంవస్తరం కూడా పంపటానికి హెల్త్ స్పేస్ కాన్సెప్ట్ ని పంపుతున్నందుకు విద్యార్థులను మరియు యాజమాన్యాన్ని ఎం.ఇ.ఓ అభినదించారు .ఈ కారిక్రమంలో భాగంగా శ్రీచైతన్య యాజమాన్యం నాసా కాంటెస్ట్ విద్యార్థులకు ఎంఈ ఓ చేతులమీదగా నాసా కిట్ లను అందజేశారు . ఈ కారిక్రమం లో నాసా ఇంచార్జి నాగరాజు నాసా ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు .ఈ కారిక్రమం లో పాఠశాల ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

**ఆలయ వ్యవస్థాపక చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణారెడ్డి**



మేడ్చల్ డిసెంబర్ 04 (నగర నిజం)మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరు లో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడయాతో మాట్లాడుతూ గత సంవత్సరం ప్రారంభించిన ఆలయ నిర్మాణ పనులు దాతలు,గ్రామస్తులు తన సొంత డబ్బులతో పూర్తి చేసినట్లు చెప్పారు.కాగా ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు గణపతి,దత్తాత్రేయ, శ్రీకృష్ణ,శివుడు,నందీశ్వర, శిఖర సహిత సాయిబాబా విగ్రహల ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ఉత్సవాలను పురోహితులు పుల్లేటికుర్తి గణపతి శర్మ,కలగ గణపతి శర్మ వారి కుమారులు సంపత్ కుమార్ శర్మ,వెంకట్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు.కాగా మొదటి రోజు గురువారం ఉదయం 7.30 గంటలకు విగ్రహాల ఊరేగింపు,రెండవ రోజు ప్రత్యేక హెూమాలు, మూడవరోజు శనివారం ఉదయం 8.45గంటలకు విగ్రహాల ప్రతిష్టాపన ఉంటుందని పేర్కొన్నారు.ఈ మూడు రోజులు మధ్యాహ్నం 1గంటల నుండి 3గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.కాబట్టి ప్రతిష్టాపన ఉత్సవాలలో పూడూరు గ్రామస్తులతో పాటు మండల ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తిరుపతి వెంకటేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆశీర్వచనాలు అందజేసిన ఆలయ పండితులు**



రాజేంద్రనగర్, డిసెంబర్ 4(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ బుధవారం నాడు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ప్రకాష్ గౌడ్ తో పాటు ఆయన వ్యక్తిగత సహాయ సిబ్బంది, రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన పలువురు నేతలు బుధవారం ఉదయం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ మేరకు స్వామి వారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ఆయన వ్యక్తిగత సహాయ సిబ్బంది పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంట ఆయన వ్యక్తిగత సహాయ సిబ్బంది రవి, సాయి తో పాటు సెక్యూరిటీ సిబ్బంది, ఇతర నేతలు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# పోలీస్ నాగమణిది కులదురహంకార హత్య

**నిందితున్ని కఠినంగా శిక్షించాలి**
**కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం : పోలీస్ నాగమణిది కుల దూరహంకార అత్యానని కేవీపీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి మల్కయ్య అన్నారు. కులాంతర వివాహం చేసుకుంది అని అగ్రకుల దురహంకారంతో పోలీస్ కానిస్టేబుల్ నాగమణిని తన సోదరుడు పరమేష్ కుల దురహంకార హత్య పాల్పడ్డాడు తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేశాడు.బుధవారం నాడు కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, ఉప్పలి మల్కయ్య ఒక ప్రకటన విడుదల చేశారు.వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంమండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10న యాదగిరి గుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకుంది. నాగమణికి తల్లి తండ్రి లేరు ఆ కుటుంబానికి కొంత ఆస్తి ఉంది.తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకోవడమే కాకుండా ఆస్తిలో వాటా తీసుకుంటుందని నాగమణి తమ్ముడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.తక్కువ కులం వాడిని పెళ్లిచేసుకుంటావా అంటూ డ్యూటీ కి వెళ్తున్న కానిస్టేబుల్ నాగమణి తోబుట్టువైన తన తమ్ముడు పరమేష్ కారుతో వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టి వేట కోడవలితో నరికి చంపాడు జరిగింది.ఈ దారుణమైన ఘటనఅగ్రకులదురహంకారం తో జరిగింది కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సహ%శీ% లేక పోవడంతో ఇలాంటి కులదురహంకారహత్యలు బహిరంగంగా జరుగుతున్నాయని వారు అన్నారు.గతంలో మిర్యాలగూడకు చెందిన మారుతి రావు తన బిడ్డ అమృత తక్కువ కులానికి చెందిన ప్రణయ్ ని పెళ్లి చేసుకుంటే అతికిరాతకంగా చంపాడు,అదే రూపంలో ఈరోజు నాగమణి తమ్ముడు పరమేష్ కూడా కులదురహంకార హత్యకు పాల్పడ్డాడు అందుకుగాను కేవీపీఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు .ఈ హత్యకు ప్రోత్సహించిన వారిని హత్య చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేవిపిఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.దళితుడి వివాహం చేసుకున్నందుకు హత్య చేసిన పరమేష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యానేరం కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. నాగమణి భర్త శ్రీకాంత్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ శ్రీకాంత్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కోర్టు చిరుద్యోగులకు చేయూతనిస్తున్న జిల్లా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం : కోర్టు చిరు ఉద్యోగులకు చేయూతని అందిస్తున్న జిల్లా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ .వికారాబాద్ మరియు తాండూర్ కోర్ట్ లలో స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ గా విధులు నిర్వహిస్తున్నా నామాల అశోక్ తమ కోర్ట్ పరిధిలో పని చేస్తున్నా ఔట్ సోర్సింగ్, స్లిపర్, కుక్ మరియు ఇతరులకు తను మంచి మనస్సు చేసుకొని వారికీ మరింతగా ఉపాధి కల్పించాలని, వారు మరింతగా ఆర్థికంగా బాగుపడాలనే ఉద్దేశ్యం తో వారికీ ఒక్కొక్కరికి ఒక ఒక కుట్టు మిషన్ ను అందించి చేయూత ఇవ్వడం జరిగింది. అట్టి కుట్టు మిషన్ లకు సంబంధించిన వారెంటీ కార్డ్స్ మరియు ఇతర పత్రాలను బుధవారం నాడు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డితో కలసి వారికీ వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో అందించడం జరిగింది.ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా మేజిస్ట్రేట్ ని జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

# కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంటుగా బి.ప్రశాంత్ గౌడ్ విజయం



శేరిలింగంపల్లి/ నగర్ నిజం ప్రతినిధి.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఉప్పల్ నియాజక వర్గం కాప్రా డివిజన్ ప్రెసిడెంట్ గా బి. ప్రశాంత్ గౌడ్ ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆయన పేరుపేరునా వినమ్ర పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ప్రజాపాలన లో కాంగ్రెస్ పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఎల్లవేళలా సేవకులు గా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు.

## హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవనికి మండల అభివృద్ధి అధికారి సంధ్య



మొయినాబాద్,04(నగర నిజం):నేటి ప్రపంచంలో ప్రజలందరూ సమానమేనని ఒకరు తక్కువ. ఒకరు ఎక్కువ లేదని దైవమిచ్చిన సృష్టిలో అంగవైఖల్యం వికలాంగులుగా ఏర్పడితే దానికి బాధపడాల్సిన అవసరం లేదని మండల అభివృద్ధి అధికారి సంధ్య, మండల విద్యాధికారి వెంకటయ్యలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో గల దివ్యాంగుల పాఠశాలలో హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగ అంగవైఖల్యం దివ్యాంగులకు క్రీడల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల అభివృద్ధి అధికారి సంధ్య, మండల విద్యాధికారి వెంకటయ్యలు పాల్గొని బహుమతులు అంద జేశారు. వారు మాట్లాడుతూ అంగవైఖల్యం ఆటంకం కాదని సూచించారు. సమాజంలో ప్రజలందరూ సమానమేనని దైవం ఇచ్చిన సృష్టిలో అందరూ కలిసిమెలిసి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరు తక్కువ, ఒకరు ఎక్కువ అనేది తేడా లేదని తెలిపారు. ప్రస్తుత సమాజంలో దివ్యంగులు, వికలాంగులు విజ్ఞానవంతులుగా ఎంతో ఎదుగుతున్నారని తెలిపారు. హిమాయత్నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అంగవైకల్యం దివ్యాంగులకు క్రీడల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడంతో ఆయనను అభినందించారు. దివ్యాంగులు ఉన్న పిల్లలను తల్లిదండ్రులు ప్రొత్సహించినప్పుడే వారు ఉన్నతంగా ఎదుగుతారని ఉత్సవంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, సుగుణ, కావేరి, కళావతి, రాములు, భాగ్యలక్ష్మి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆంజనేయులు

**మండల ఉపాధ్యక్షుడిగా అంజిల్ రెడ్డి**

**ఎన్నిక పట్ల సంబరాలు**



నారాయణపేట,డిసెంబర్ 4 (నగర నిజం ):నారాయణపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగామరికల్ గ్రామానికి చెందిన ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నిక పట్ల సంబరాలు నిర్వహించారు.బాణ సంచాలను పేల్చారు. నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా ఆంజనేయులును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడిగా మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన అంజిల్ రెడ్డి ని ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నిక పట్ల ఇంద్ర గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక పట్ల యూత్ కాంగ్రెస్ మరికల్ మండలంలో ప్రతిష్టంగా ఎదగాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగొంది వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ పట్టణ మత్స్య కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జంగిడి శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, సీమ కమల్, అన్వర్, కేడి ఆర్, పెంట మీద రాఘవేంద్ర, టైసన్ రాఘవేంద్ర, టింకు గౌడు, అల్లా బకాష్, మంగలి రఘు, కురువ మహేష్, కురువ మల్లేష్, బొక్క కాజా తదితరులు పాల్గొన్నారు.

# నూతన శ్రీ కన్వెన్షన్‌ను ప్రారంభించిన బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి

**యువకులు వ్యాపార రంగంలో రాణించాలి**

**ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం అనంతారం రోడ్డు మార్గంలో శ్రీ కన్వెన్షన్ నూతన వ్యాపార కేంద్రాన్నీ ఆర్పిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువకులు వ్యాపార రంగంలో రానించాలని ఆకాంక్షించారు. మరొక వైపు..సంజయ్, నితిన్ లకు ఈ సంద ర్భంగా శుభాభినందన లు తెలిపారు. కార్యక్రమంలో పెండ్యాల సంజయ్, నితిన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలమేరకు నేడు మక్తల్ నియోజకవర్గంలో బీజేపీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి, .అంబెడ్కర్ కూడలిలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి బీజేపీ పార్టీ అధ్యక్షుడు శ్రీ కిషన్ రెడ్డి గారు విడుదలచేసిన చార్జీషీట్ పైన మాట్లాడిన బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంగం సభ్యుడు శ్రీ నాగూరావు నామాజీ గారు కాంగ్రెస్ పార్టీ చేతగాని తనాన్ని, అసమర్థ నాయకత్వాన్ని ఎండగట్టి, భారతదేశం సుభిక్షముగా ఉండాలంటే శ్రీ నరేంద్రమోడీ గారి అడుగుజాడల్లో నడవాలని, రాబోయే ఎన్నికలలో బీజేపీ పార్టీని గెలిపించాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ పగడాకుల శ్రీనివాసులు గారు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భాస్కర్ గారు, శ్రీమతి ప్రసన్న బలరాంరెడ్డి గారు, కర్నేస్వామి గారు, సంకారోల్ల రవికుమార్ గారు,ఓబులాపూర్ నారాయణ గారు, జయానంద్ రెడ్డి, విద్యాసాగర్ గారు,రాజశేఖర్ రెడ్డి గారు, రాంమాధవ్ గారు,లక్ష్మికాంత్ రెడ్డి గారు,కనకరాజు గారు,మల్లేష్ గారు, అంజి ముదిరాజుగారు,మనోహర్ గారు,జగన్నాధం గారు,మిలిటరీ హన్మంత్ గారు బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పాటుపడుదాం

**జిల్లా కార్యవర్గ సమావేశంలో టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**



నారాయణపేట,డిసెంబర్ 4 (నగరనిజం ): జర్నలిస్టుల హక్కులు.... డిమాండ్ల సాధన కోసం సమిష్టిగా పనిచేసి పాటు పడదామని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. మక్తల్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం టి యు డబ్ల్యూజే ఐజేయి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా... ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కుమార్, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘుగణప హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా జర్నలిస్టుల సంక్షేమం, జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్ గా ఉన్న ప్లాట్ల సాధన, విద్యా వైద్యంపై కార్యవర్గ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగిన మన యూనియన్ బలం ఎంతో ఇటీవల జరిగిన జిల్లా మహాసభలో రుజువైందన్నారు. జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన జిల్లా రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కాగ ఇటీవల ఉట్కూరుకు చెందిన మన తెలంగాణ రిపోర్టర్ నర్సిములు రోడ్డు ప్రమాదంలో గాయపడితే ప్రెస్ అకాడమి చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ యూనియన్ రాష్ట్ర నాయకత్వం స్పందించి నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడంలో కృషి చేసినందుకు యూనియన్ కు ఉట్కూరు జర్నలిస్టుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో సైతం జర్నలిస్టుల సమస్యల పట్ల అన్ని విధాల కృషి చేస్తామన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రి డేషన్ కార్డులు అందించేందుకు యూనియన్ తరపున కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన అదనపు కార్యదర్శిగా నరసింహ ( 99 టీవీ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రుణాల పంపిణీలో లక్ష్య సాధనకు కృషి చేస్తూ యువతను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రుణాలపంపిణీలో ఆయా రంగాలకు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపినారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గత జూన్, సెప్టెంబర్ , త్రైమాసికంలో జిల్లా పనితీరును సమీక్షించడానికి సమావేశం నిర్వహించారు. 2024-25 కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్షించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ... బ్యాంకర్లు, ఆయారంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, 100 శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ధి పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , డిఆర్డిఏ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు.ఈ సమావేశంలో కలెక్టర్ దేవ సహాయం, డిఆర్ డిఎ పిడి చిన్న ఓబులేసు, డిపిఓ రామ్మోహన్ , ఎస్సీ సంక్షేమ అధికారి రాంలాల్, బీసీ సంక్షేమ శాఖ అధికారి కాజా నజీమ్ ఆలి ,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆయా బ్యాంకుల మేనేజర్లు మెప్మా, , డీఐసీ, కేవీఐసీ, ఆర్బీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజే ఆకస్మికంగా కల్వకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి గణితం బోధించిన డీఈఓ



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 4 నగరనిజం ప్రతినిధి ఎర్రంనాగేంద్రం పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలి, డిఇఓ ఎ.రమేష్ కుమార్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా నూతన డీఈఓ ఎ.రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజు బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలనుఆయన ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి సిలబస్, ఫలితాల పెంపు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వాటిపై ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.పాఠశాల వసతులు తదితర వివరాలపై ఉపాధ్యాయులతో సమీక్షించి అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అర్ధవంతంగా విద్యాబోధన చేసి వంద శాతం ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలో గణిత సబ్జెక్ట్ లొ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, గణిత సబ్జెక్ట్ ను డిఇఓ బోధించారు.గణితంలో పలువురు విద్యార్థుల సందేహాలను డిఇఓ నివృత్తి చేశారుజిల్లాలో ఎవరైనా ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించకుండా, పాఠశాలలకు అనధికారికంగా విధులకు డుమ్మా కొడితే శాఖ పరమైనచర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ వెంట ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా నూతన డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎ. రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి ఎర్రంనాగేంద్రం) విద్యాశాఖ అధికారిగా ఎ. రమేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈఓ ఎ. రమేష్ కుమార్ కు కార్యాలయ ఏసీ రాజశేఖర్ రావు, పర్యవేక్షకులు నాగేందర్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, సెక్టోరియల్ అధికారులు, పలువురు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈవోగా పనిచేస్తూ ఎ. రమేష్ కుమార్ బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లాకు డీఈవోగా వచ్చారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పోలీసుల సంక్షేమానికి ఐఓసీఎల్ పెట్రోల్ బంకు నిర్మాణానికి కృషి చేసిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ను అభినందించిన కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ జిల్లా పోలీసుల సంక్షేమానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అవసరమైన నిధులను వనరులను సమకూరుస్తూ పెద్దపీట వేస్తున్నారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ స్థలంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన పోలీసు సంక్షేమ పెట్రోల్ బ్యాంకును బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సికింద్రాబాద్ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థ డియం సుదీప్త మిశ్రా, అదనపు ఎస్పీల లతో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పోలీసుల సంక్షేమ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పెంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... పోలీసు సంక్షేమానికి కొద్ది మొత్తంలో మాత్రమే నిధులు మంజూరు కావడంతో జిల్లా పోలీసు శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కొన్ని వాణిజ్య నిర్మాణాలు చేపట్టి, వచ్చిన ఆదాయంను పోలీసు సంక్షేమానికి అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు అవసరమైన వనరులు,సదుపాయాలను కల్పించడంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు.పెట్రోల్ పంప్ ఏర్పాటుకు కొద్ది రోజుల్లోనే అవసరమైన మంజూరుకు పలు రకాల సమస్యలు ఉన్నప్పటికీ ఎస్పీ ప్రత్యేక చొరవతోనే వేగవంతంగా పోలీసుల సంక్షేమ పెట్రోల్ పంపు అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ అన్నారు. ప్రజలకు పోలీసు వాహనాలకు నాణ్యమైన పెట్రోలుపోలీసు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు చేయగా, ఎస్పీ చొరవతో త్వరితగతిన రాష్ట్రస్థాయి నుండి అనుమతి లభించిందన్నారు.ఐఓసీఎల్ వారు పోలీసు స్థలంలో అత్యాధునిక సౌకర్యాలతో పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టి, నాణ్యమైన డీజిల్, పెట్రోలును పోలీసు వాహనాలకు, ప్రజలకు అందిస్తూ, తద్వారా వచ్చిన ఆదాయాన్ని పోలీసుల సంక్షేమానికి వినియోగించేందుకు వెసలు బాటు ఉంటుందన్నారు.పోలీసుల సంక్షేమంతో పాటు పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఇటీవలే పోలీసుల సంక్షేమ ఆసుపత్రిని ప్రారంభించి, పోలీసుల వారి కుటుంబాల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించిన విషయాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ.....అనుమతులు తదితర వసతులను ఏర్పాటు చేసేందుకు అదనపు ఎస్పీ భరత్ కుమార్ కృషి చేశారని అందుకు ఆయనను ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు. ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించి ప్రజల మన్ననలతో దినదిన అభివృద్ధికి కృషి చేయాలని పోలీసు సంక్షేమానికి పాటుపడాలని అధికారులకు ఎస్పీ సూచించారు.అందరి మన్ననలతో పెట్రోల్ పంపు మరింత అభివృద్ధి చెందాలని ఎస్పీ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పెట్రోల్ బంకు నిర్మాణంకు అనుమతులు త్వరితగతిన తీసుకురావడానికి కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఐఓసీఎల్ సికింద్రాబాద్ డీజీఎం సుదీప్త మిశ్రా మాట్లాడుతూ...పోలీసుశాఖకు అన్ని విధాలు సహాయ, సహకారాలను అందించి, అత్యాధునికసౌకర్యాలతో పెట్రోల్ బంక్ ను తక్కువ వ్యవధిలోనే నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.అంతకు ముందు పెట్రోల్ పంప్ ప్రారంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఐఓసిఎల్ పెట్రోలు పంపును కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులు ప్రారంభించారు.ఆధునీకా క్యాషియర్ గదిని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభించారు.అనంతరం మొదటగా ఎస్పీ అధికారిక వాహనానికి వెయ్యి రూపాయల డీజిల్, కలెక్టర్ అధికారిక వాహనానికి వెయ్యి రూపాయల డీజిల్ ను తమ తమ సొంత నిధులతో వేయించి పెట్రోల్, డీజిల్ అమ్మకాలను ప్రారంభించారు. ఇండియన్ పోస్టర్లను ప్రారంభించారు.అనంతరం ఇండియన్ ఆయిల్ సంస్థ నుండి కలెక్టర్ ఎస్పీ అదనపు ఎస్పీలకు ప్రత్యేక మెమొంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రామేశ్వర్, భరత్ కుమార్, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు, డీఎస్పీలు, సిఐలు ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పు అటవికి ముప్పు అవగాహన సదస్సు

**అటవీ సంపదను కాపాడాలి**

**యువత సామాజిక బాధ్యత తీసుకోవాలి**

**అగ్ని ప్రమాదాలు సంభవిస్తే సమాచారం ఇవ్వాలి ప్ స్ ఓ అధికారి అల్ హుసేన్**





పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 4 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )అటవీ సంపదను కాపాడుకోవాలని అడవి ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేయాలని రహదారి వెంట రాకపోకలు సాగించేవారు బీడీలు సిగరెట్లు తాగి రహదారుల పక్కన పాడవేయవద్దని ప్ స్ ఓ అల్ హుసేన్ సూచించారు. బుధవారం గుమ్మడిదల మండల్ పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మరియు బొంతపల్లి అర్బన్ పార్క్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్న ఈనేపథ్యంలో ఆటనీ ప్రాంతంలో ఎలాంటి అగ్నీ ప్రమాదలు చెలరేగినా అటవీ సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని వివరించారు. అటవీ సంపద అనేది సహజ సంపద అని ప్రజలు యువత సామాజిక బాధ్యత తీసుకుని అడవిలో నిప్పులు మంటలు చెలరేగితే మానవత దృక్పథంతో స్పందించి ఎవరికి వారే ఆర్పి వేయాలని పేరొన్నారు. అటవీ సంపదను ప్రతి ఒక్కరు సంరక్షించి తమవంతుగా బాధ్యతగా తీసుకుని రక్షించాలని ఇది రాబోవు రోజుల్లో తమ వారికిచ్చే ఒక గిఫ్ట్ అన్నారు. అటవీ విషయంలో ఏలాంటి సమాచారం ఉన్న ప్రజలు వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందజేయాలని కోరారు. అడవిలో ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లు నరకడంగానీ మట్టి తీసుకు వెళ్లడం గానీ వన్యప్రాణులను వేటాడటం చట్టరిత్యా నేరమని అలాంటి వారు పట్టుబడితే అటవీ సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా అటవీ భూమిని దున్నిన చదును చేసినా అటవీశాఖ చట్ట ప్రకారం ఆయా సెక్షన్ లలో శిక్షా అనుభవించవలసి వస్తుందన్నారు. ఎవరైనా సరే అటవీ చట్టాలకు లోబడి ఉండాలని పేర్కొన్నారు ఇప్పటికే రేంజ్ పరిధిలోని ప్రజలకు అటవీ శాఖ అద్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించి వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు ఇప్పటికే రేంజ్ పరిధిలో ఉదయం మధ్యాహ్నం రాత్రి వేళల్లో ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నరని వెళ్ళడించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని వాటిని రక్షించే ప్రయత్నం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్ స్ ఓ హుసేన్ గుమ్మడిదల ప్ బిఓ రత్నం గుమ్మడిదల ప్ బి ఓ శ్రీకాంత్ బొంతపల్లి మరియు అటవీ శాఖ అధికారి స్టాఫ్ మంబాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్ మాజీ వార్డు నెంబర్ యాట నాగరాజు మరియు రొయ్యపల్లి ప్రశాంత్ మద్దూరి నర్సింగరావు రాజంపేట ఆంజనేయులు కర్రే బాలయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సైమాక్స్ బ్రోచేర్‌ను ఆవిష్కరించినరాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ



హైదరాబాద్, డిసెంబర్ 4, (నగరనిజం న్యూస్ ) హైదరాబాద్‌లోని బొటానికల్ గార్డెన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వర్చువల్ వైల్డ్‌లైఫ్ సఫారీని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. వర్చువల్ వైల్డ్‌లైఫ్ సఫారి విద్య మరియు వినోదాన్ని వినూత్న మార్గాల్లో విలీనం చేసే లీనమయ్యే అనుభవాల శ్రేణిని అందిస్తుంది. సందర్శకులు వర్చువల్ సఫారీని ప్రారంభించవచ్చు, అది లైఫ్‌లైఫ్ వన్యప్రాణుల ఎన్‌కౌంటర్లని అనుకరిస్తుంది లేదా ఉత్తేజకరమైన VR నైట్ సఫారీని పరిశోధించవచ్చు, ఇది రాత్రిపూట వన్యప్రాణుల కార్యకలాపాల యొక్క సురక్షితమైన మరియు ఉత్కంఠభరితమైన సంగ్రహావలోకనం అందిస్తుంది. VR అక్వేరియం అసమానమైన వాస్తవికతతో శక్తివంతమైన నీటి అడుగున ప్రపంచాన్ని అన్వేషించడానికి సందర్శకులను ఆహ్వానిస్తుంది, అయితే VR స్పేస్ టూరిజం ఫీచర్ వారిని అంతరిక్షంలోని అద్భుతాలను చూసేందుకు భూమిని దాటి సంతోషకరమైన ప్రయాణాన్ని తీసుకువెళుతుంది.సాహసానికి జోడిస్తూ, సందర్శకులు VR ఫిషింగ్ మరియు VR కయాకింగ్ వంటి కార్యక్రమాలను సుందరమైన వర్చువల్ సెట్టింగ్‌లలో ఆనందించవచ్చు, అన్ని వయసుల వారికి థ్రిల్లింగ్ ఎస్కేడ్‌లను అందిస్తారు. AR జూ ఆగ్మెంటెడ్ రియాలిటీ జంతువులతో ప్రత్యక్ష పరస్పర చర్యను ప్రారంభిస్తుంది, విద్య మరియు వినోదం యొక్క ప్రత్యేక సమ్మేళనాన్ని సృష్టిస్తుంది. అదనంగా, AR సైక్లింగ్ సాంకేతికత ఆరుబయట కలిసే మెరుగైన ప్రకృతి ట్రయల్ అనుభవాన్ని అందిస్తుంది.ప్రపంచ స్థాయి వినోద అనుభవాన్ని అందిస్తూనే పర్యాటకం మరియు పర్యావరణ అవగాహనను ప్రోత్సహించడంలో ఈ చొరవ పరివర్తనాత్మక ముందడుగు అని కొనియాడారు. బొటానికల్ గార్డెన్‌లోని వర్చువల్ వైల్డ్‌లైఫ్ సఫారీ ఇప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంది. ఈ సందర్భంగా తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (TGFDC) సహకారంతో అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ వర్చువల్ రియాలిటీ (వీఆర్), ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్) టెక్నాలజీల ద్వారా ఎకో-టూరిజం మరియు వన్యప్రాణుల అన్వేషణను పునర్నిర్వచించేలా ఈ ప్రాజెక్ట్ సెట్ చేయబడిందని సైమాక్స్ బ్రోచేర్ ను రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో సీఈఓ గౌరీ శంకర్ మామిడి తదితరులు పాల్గొన్నారు.

# అమలుకు నోచుకోని కాంగ్రెస్ ప్ర భుత్వం హామీలు

**సమయానికి పింఛన్ అందక ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**బీసి సంక్షేమసంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి ఎన్.నిర్మల ముదిరాజ్**



హైదరాబాద్ డిసెంబర్ 4 (నగరనిజం న్యూస్ ) కాంగ్రెస్ ప్ర భుత్వం అమలు చేస్తామన్న హామిలలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం తప్ప మిగత హామీలను విస్మరించిందని బీసి సంక్షేమసంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి నందిమల్ల నిర్మల ముదిరాజ్ విమర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకంలోని ఫ్రీ బస్సు పేరుకే .. మహిళల పట్ల ఆర్టీ సీ ఉద్యోగులు చిన్నచూపు చూస్తున్నారు.. అలాగే పెంచిన పింఛన్ రూ.4 వేలు ఇవ్వడం లేదు .. పాత పింఛన్ కూడా సక్రమంగా అందించడం లేదని వాపోయారు. తులం బంగారం ఏది? అని ఆమె ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి పథకం కింద రూ. లక్ష చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తమని చెప్పి ఓట్లు వేయించుకున్నారని, అధికారంలోకి రాంగనే మాట తప్పితి రి.. ఇదెక్కడి న్యాయం. తులం బంగారం అయినా ఇవ్వండి.. లేదంటే రూ. 90 వేల నగదైనా ఇవ్వండని నిర్మల డిమాండ్ చేసారు.మహిలలకు ‘0’ వడ్డీ రుణాలు, విద్యార్థులకు స్కూటి ఇస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్కటి అమలుకావడం లేదన్నారు. అలాగే విద్యార్తులకు ఫీజు రియంబర్స్ మెంట్,హాస్టల్ మెస్ చార్జులు అందాకా అనీక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. వెంటనే ఫీజు బకాఎలు చెల్లిన్చలి డిమాండ్ చేసారు.

# కంది కృష్ణారెడ్డి సేవలు అజరామరం

**కృష్ణారెడ్డి సంతాప సభలో నేతలు**



కరీంనగర్ డిసెంబర్ 4 (నగరనిజం న్యూస్ )కంది కృష్ణారెడ్డి సేవలు అజరామరం అని కృష్ణారెడ్డి సంతాప సభలో నేతలు కొనియాడారు.తెలంగాణ యునైటెడ్ మోటార్ వైండింగ్ వర్కర్ వెల్ఫేర్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి సంతాప సభ తెలంగాణ యునైటెడ్ మోటార్ వైండింగ్ వర్కర్ వెల్ఫేర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సబకు ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ కరీం నగర్ జిల్లా ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్ హాజరై కృష్ణారెడ్డి చిత్రపటానికి పులమాలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణారెడ్డి చిన్నప్పుడు ఉన్నత చదువులు చదువుకున్న ఉద్యోగం రాక మోటార్ వైండింగ్ పని నేర్చుకొని పని చేస్తూ అహర్నిశలు కష్టపడుతూ కరెంటు షాక్ తో చనిపోయిన కుటుంబాలను ఆదుకొని గొప్ప ధ్దత్రు మూర్తి అని కొనియాడారు.అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ విధి వెక్కిరించినప్పుడు అనుకోని సంఘటన జరిగినప్పుడు ఆ కుటుంబానికి తను పోషించే బాధ్యత భార్య అయితది అట్లాంటి కుటుంబాలను చూసి ఒక అసోసియేషన్ ఉండాలని ఆలోచన వచ్చి 2006లో కొంతమందితో ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసి అంచలంచలేక మీటింగ్లు పెట్టుకుంటూ మండలాలవైసీగా జిల్లాల వైసీగా రాష్ట్రాలలో చురుకుగా అందరికీ అందరిని ఏకతాటి పైకి తెచ్చిఅన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆ క్రమంలో తను ఆరోగ్యాన్ని లెక్క చేయక అసోసియేషన్ కోసమే కష్టపడుతూ ఉన్న సమయంలో అనుకోకుండా హార్ట్ స్టాక్ తో హఠాన్మరనం చెందటం బాదాకరమన్నారు. ఆయన భౌతికంగా నేడు మనమధ్యలో లేకపోయిన ఇంత మందిని ఏకతాటిగా తెచ్చినందుకు మనమందరం గర్వపడాలన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు షార్ట్ ఫిలిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి రోషన్ రజాక్ మడుపు శ్రీనివాస్ చైతన్య కళాభారతి అధ్యక్షులు తిప్పర్తి ప్రభు, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అధ్యక్షులు కుమార్, విశ్వకర్మ ముఖ్య లీడర్ కొత్తపెల్లి సత్యనారాయణ సభ్యులు గంభీరావుపేట శీను అదిలాబాద్ జిల్లా వేణుగోపాల్ గారు కరీంనగర్ జిల్లా వైన్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ కోశాధికారి ఎండి కాద్రి పాల్గొని కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఎలక్ట్రికాల్ వర్క్ వృత్తి రిత్య అసువులు బాసిన వారి కుటుంబాలకు ఆర్ధిక సాయయాన్ని అందించారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో శ్రీకాంతాచారి వర్ధంతి



ఉస్మానియా యూనివర్సిటీ డిసెంబర్ 4 (నగర నిజం)విద్యార్థి నాయకులు ఆధ్వర్యంలో ఓయూ లో శ్రీకాంతచారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ... అమరులత్యాగాల పునాదులమీద వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాలలో త్యాగాలను విస్మరించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సాగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రజాపాలనలో అయిన అమరవీరులకు వారి కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదయ్య, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ,ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, నగేష్ చారి, ఎం ఎస్ ఎఫ్ సీనియర్ నాయకుడు అజయ్ సామ్రాట్, ముచింతల వంశీ, కూరపాటి ఆంజనేయులు, సతీష్ స్వేరో తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంబరాలు ఎవరికోసం..ఎందుకోసం...

**ఏడాది సబ్ ప్లాన్ అమలు తీరు తెన్నలపై రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధమా**

**ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ విధానం స్పష్టం చేయాలని**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ డిమాండ్**



హైద్రాబాద్ డిసెంబర్ 4( నగరనిజం న్యూస్ )కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంబరాలు ఎవరి కోసం చేస్తున్నారని,అది వారికే అర్థం కావడం లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూసుప్రీం కోర్టు తీర్పు వెలువడిన కొద్దీ గంటలకే వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని రేవంత్ రెడ్డి చెప్పారుదేశంలోనే వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పిన ముఖ్యమంత్రి ఒక్క అడుగు ముందుకు వేయలేదని విమర్శించారు.జకీయంగా మాదిగలను ముంచింది కాంగ్రెస్ పార్టీ అని,సబ్ ప్లాన్ ను ముఖ్యమంత్రి నిర్వీర్యం చేస్తుంటే ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ నోరు మెదపడం లేదన్నారు.మాలలను ఒక కాంగ్రెస్ నాయకుడు రెచ్చ గొడుతున్నారన్నారు.మాదిగలను ఒక వెట్కపు ముంచి.. మరో వెట్కపు మాలలను రెచ్చ గొడుతున్నారు ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ విధానం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ ను చట్ట సభల్లో అడుగు పెట్టకుండా ఓడించి, అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని,ఏడాది సబ్ ప్లాన్ అమలు తీరు తెన్నలపై రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.6 అబద్ధాలు, 66 మోసాలతో బిజేపీ వేసిన ఛార్జ్ షీట్ కి కాంగ్రెస్ సమాధానం చెప్పలేకపోతుంది ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ వ్యవహారంలో కేటీఆర్ ఏమీ సమాధానం చెబుతారని ప్రశ్నించారుదళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ చెయ్యకుండా పబ్బం గడుపుకున్నారుఎస్సీ వర్గీకరణను దేశంలో అమలు చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతానని రేవంత్ రెడ్డి చెప్పారుఛార్జ్ షీట్ పెట్టే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పాలడుగు నాగార్జున గెలుపు



హైదరాబాద్/ నగర నిజం :తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి గెలుపొందిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పాలడుగు నాగార్జున గెలుపొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి సేవలు చేసుకోవడానికి ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని నాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి నా వంతు కృషి చేస్తానని పాలడుగు నాగార్జున అన్నారు.

## నేపాల్లో ఉన్న ప్రపంచంలోనే అతిఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించుటకుగాను ఆర్థిక సహాయం అందించండి





ఖమ్మం ( నగర నిజం ప్రతినిది) :స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా , పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతీకుమార్ మాట్లాడుతూ నేను ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి నాకు వచ్చిన అవకాశమును సద్వినియోగం చేసుకొనటకు నాకు తగిన ఆర్థిక సహాయం అదించగలరని పత్రికా ముఖంగా కోరారు . ఇప్పటి వరకు ప్రపంచంలో అతి ఎత్తైన ధక్షిణ ఆఫ్రికా దేశంలోని " మౌంట్ కిలిమంజారో" మరియు రష్యా ఖడంలోని " మౌంట్ ఎల్ బ్రూజ్, –40 డిగ్రీలు" అను రెండు పర్వతాలు అధిరోహించి యున్నాను . మరలా ఇప్పుడు మన భారత దేశం తరుపున నేపాల్లోగల ప్రపంచంలోనే ఎత్తైన పర్వతాలలో ఒకటి అయిన "మౌంట్ ఎవరెస్ట్" పర్వతాన్ని అధిరోహించడానికి ప్రయత్నాలు చేస్తున్నాను అని అన్నారు . ఇన్ని పర్వతాలు అధిరోహించిన నాకు ఏవిధమైన ఆర్థిక వనరులు కలిగి ఉండి యుండలేదు. మరియు నాకు , నా తల్లి దండ్రులకు నివాసం ఉండుటకు నివాస్థలం కూడాలేదు . మా తల్లిదండ్రులు కూలీనాలీ పనులకు వెళ్ళితేగాని మా కుంటుంబం గడవని పరిస్థితి అని తెలియజేశాడు . కావున నా యందు దయవుంచి సహాయం అందించవలసిందిగా వేడుకున్నాడు . ఫోన్ పే 9346433658

# విజయవంతంగా నేషనల్ అచివేమెంట్ టెస్ట్



కొల్లాపూర్ డిసెంబర్ 4 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండల కేంద్రంలో ఉన్నత స్థాయి పాఠశాలలో పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ – 2024 ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా 3వ, 6వ, 9వ తరగతులు చదువుతున్న (తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం) విద్యార్థినీ విద్యార్థుల యొక్క కనీస విద్యా అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేందుకుగాను ఎన్ ఎ ఎస్ పరీక్ష నిర్వహించారు. అందులో భాగంగా పానుగల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేతేపల్లి లో నేషనల్ అచీవ్మెంట్ సర్వే టెస్ట్ రాస్తున్న 6వ తరగతి తెలుగు మీడియం విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పానుగల్ మండల విద్యాధికారి బి. శ్రీనివాసులు పరిశీలించారు. ఎన్ ఏ ఎస్ టెస్ట్ పర్యవేక్షకులు కె రఘు, నిర్వాహకుడు అనీల్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు,సి.అర్పి ల పర్యవేక్షణలో పరీక్ష ముగిసింది.

# యూత్ కాంగ్రెస్ రఘునాథపాలెం మండల అధ్యక్షులుగా భూక్యా చిన్నయ్య నాయక్



**ఖమ్మం (నగర నిజం ప్రతినిది )యూత్ కాంగ్రెస్ రఘునాథపాలెం మండల అధ్యక్షులుగా భూక్యా చిన్నయ్య నాయక్ ఎన్నికయ్యారు.నిన్న యూత్ కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల ఫలితాలలో 537 ఓట్ల భారీ మెజార్టీతో భూక్యా చిన్నయ్య నాయక్ రఘునాథపాలెం మండల అధ్యక్షునిగా ఎన్నికల సందర్భంగా మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలోని యువతి యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.వారు తమపై ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా వారి సమస్యల పట్ల ఎల్లవేళలా తోడుంటానని హామీ ఇచ్చారు.**

## అరుదైన వైద్య చికిత్స ను అందించి ప్రాణం కాపాడిన యశోదా హాస్పిటల్స్ బృందం



ఖమ్మం ( నగర నిజం ప్రతినిది)ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోదా హాస్పిటల్స్ MD, DM (పల్మనరీ అండ్ క్రిటికల్ కేర్ , గోల్డ్ మెడలిస్ట్) డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మరిపెడ బంగ్లా కు చెందిన పేషంట్ శ్రీనివాస్ వెంకటిని ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్ అనే తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు యశోదా హాస్పిటల్ కు వచ్చాడని అతన్ని అబ్జర్వేషన్ లో పెట్టి పర్యవేక్షించమని అన్నారు . యశోదా హాస్పిటల్స్లో చేరినప్పుడు , రోగి అత్యవసర పరిస్థితిలో ఉండి , ఊపిరితిత్తుల ఆక్సిజన్ సపోర్టును అత్యధికంగా అవసరపడుతున్నాడు . వెంటనే ఐసీయూ లో చేరిన రోగికి , డాక్టర్ విశ్వేశ్వరన్ మరియు అతని బృందం తీవ్రమైన చికిత్స అందించారు . వెంటిలేటర్ మద్దతులో ఉన్న రోగి , నిపుణుల పర్యవేక్షణలో మెరుగుపడి , వెంటిలేటర్ నుండి అవలంభించి , చివరకు ఆక్సిజన్ లేకుండా రోజువారీ కార్యకలాపాలను పూర్తి చేయగలిగాడు . ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్ (ILD) అనేది తీవ్రమైన , ప్రాణాంతక పరిస్థితి కావడం వల్ల , దీని నిర్వహణ కోసం నిపుణుల వైద్య సంరక్షణ అవసరం . గతంలో ఇది మానవికంగా నియంత్రించలేనిది గా భావించబడింది , కానీ ఇప్పుడు సమయానికి గుర్తింపు మరియు సమర్థవంతమైన వైద్యంతో దీన్ని బాగా నిర్వహించవచ్చు. బ్రాంకోస్కోపీ , క్రయోలంగ్ బయోప్సీ వంటి ఆధునిక పరికరాలతో , ILD ను సరిగ్గా నిర్ధారించవచ్చు అన్నారు . ఒకటి , ఆక్సిజన్ అవసరమయ్యే ILD రోగుల కోసం ఊపిరితిత్తుల నాటింపుపరిచయాలు కొత్త జీవితం ఇవ్వగలవు . యశోదా హాస్పిటల్స్ ఆ పరిమితి కలిగిన రోగులకు ఊపిరితిత్తుల నాటింపుపరిచయాలను నిర్వహించి , నూతన జీవితాన్ని ఇచ్చేందుకు ప్రావీణ్యం కలిగి ఉంది.

# "బంగ్లాదేశ్ హిందువులను రక్షించాలి - హిందూ నిరసన ర్యాలీ"

**- హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హిందూ నిరసన ర్యాలీ విజయవంతం**

**- సన్యాసి చిన్మయి కృష్ణదాస్ ని విడుదల చేయాలి, ఐక్యరాజ్యసమితి తక్షణమే స్పందించాలి - డా. మోహనకృష్ణ భార్గవ**







జనగామ, బుధవారం 4 (నగర నిజం ప్రతినిది ): బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు, స్వామి చిన్మయి కృష్ణదాస్ అరెస్ట్ లని నిరసిస్తూ హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమాజం, అనేక వర్గాలు, అనేక క్షేత్రాలు, అనేక ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు సంఘటితమై భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నెహ్రూ పార్క్ కూడలి నుండి మొదలుకొని బస్టాండ్ చౌరస్తా వరకు కాషాయ ఓం జెండాలను, బంగ్లాదేశ్ హిందువులను రక్షించాలనే ప్లకార్డులను చేతపట్టి, మతఛాందస వాదులు, బంగ్లా ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బానర్ ప్రదర్శన చేస్తూ.. బంగ్లాదేశ్ హిందువులను కాపాడాలనే నినాదాలతో పాదయాత్ర చేసారు. జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై నినాదాలతో కూడల్లు మారుమ్రోగాయి. బస్టాండ్ కూడలిలో సమావేశం ఏర్పాటు చేసి నిర్వాహకులు, ప్రముఖులు, హిందుత్వ వాదులు, వివిధ సంఘాలు, క్షేత్రాల నేతలు ప్రసంగించారు. అనంతరం చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ ప్రధానార్చకులు కాసోజు రాజేశ్వరాచార్యులు హిందువుల పక్షాన మాట్లాడుతూ.. హిందువులు ప్రపంచ శాంతిని, శ్రేయస్సును కోరుకుంటారు అటువంటి వారిపై దాడులు జరగడం బాధాకరమన్నారు, వెంటనే హిందువులు జాగృతమవాల్సిందిగా, ఐక్యతను చాటిచెప్పాల్సిందిగా కోరారు. ధర్మానికి, హిందూ సమాజానికి హాని జరిగితే హిందువులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ బాంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం చచ్చిపోయిందా.. కోటిన్నర జనాభాతో మైనారిటీలు బతుకుతున్న హిందువులకు రక్షణ లేదు. హిందువులపై, దేవాలయాలపై, సాధువులపై మహిళలపై దాడులు జరుగుతుంటే, కక్ష్యపూరితంగా మతఛాందసవాదులు దేవాలయాలను కూల్చివేస్తూ, హత్యాలు, అత్యాచారాలు, దాష్టికాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నియంత్రించాల్సింది వదిలేసి, స్వామి కృష్ణదాస్ ని అరెస్ట్ చేయడం అత్యంత దారుణమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేసారు. అతని న్యాయవాదిపై భౌతికదాడి హేయమన్నారు. వెంటనే కృష్ణదాస్ ని విడుదల చేయాలని, హిందువులు కోరుతున్న ప్రత్యేక హిందూ మంత్రిత్వశాఖ, హిందూ మైనార్టీ పరిరక్షణ చట్టం వంటి ఎనిమిది డిమాండ్ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఐక్యరాజ్యసమితి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నిర్వాహకులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ నుండి బైరి అంజయ్య, అయ్యప్ప సేవా సమితి నుండి రామిని శ్రీనివాస్, దశమంత్ రెడ్డి, శివరాజ్ యాదవ్, చేనేత కార్మికుల నుండి గుర్రం నాగరాజు, ఎనగందుల కృష్ణ, ఇస్కాన్ నుండి ధనుంజయ ప్రభు, మార్వాడీ సమాజ్ నుండి కమలేష్, యాదగిరి, ఉమేష్, వెంకటేశ్వర్లు వివిధ సంఘాలు, దేవాలయాలు, కులసంఘాలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాల పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఆశా కార్యకర్తల ధర్నా



నారాయణపేట,డిసెంబర్ 4, (నగర నిజం ):నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆశా వర్కర్ల రెండు సంవత్సరాల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి కార్యదర్శి బలరాం ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలమణి గౌరమ్మ సిఐటియు జిల్లా నాయకులు జోషి గోవిందరాజ్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన తాండూర్



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:అయ్యప్ప నామ స్మరణతో తాండూర్ మార్మోగింది. తాండూర్ పట్టణంలోనిఅయ్యప్ప నగర్ లోనిశ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీతా రెడ్డి,తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్పట్నం మహేందర్ రెడ్డి దంపతులతనయుడు, యువనేత పట్నం రినీష్ రెడ్డిఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అద్యాంతం భక్తి శ్రద్ధలతో ఘనంగా సాగింది.అయ్యప్ప స్వామి భజనలు, కీర్తనలతో భక్తులు తరించారు.పట్నం రినేష్ రెడ్డిపడి ముట్టించే కార్యక్రమం అనంతరం అన్నప్రసాదాలు మహేందర్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు భక్తులకు స్వయంగా వడ్డించి మొక్కులు తీర్చుకున్నారు.సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, మహేందర్ రెడ్డి సునీతమ్మ దంపతుల కూతురు మనిషా రెడ్డి ,అల్లుడు హిమదీప్ రెడ్డి, నర్మదా దేవి, కౌన్సిలర్లు శోభారాణి, ప్రవీణ్ గౌడ్ ,మన్నపురం రాము, బోయ రవి రాజు, డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, సిద్రాల శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్,సురేందర్ రెడ్డి,తాండూర్, బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్, బంటారం, కోట్పల్లి, వికారాబాద్, కొడంగల్, బొమ్మరాస్పేట ల తో పాటు కర్ణాటక రాష్ట్రానికి చెందినఅయ్యప్ప మాల ధరించిన స్వాములకు, అయ్యప్ప భక్తులు, తాండూర్ నియోజకవర్గం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధన్వాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జెసిబి రాజు ఎన్నిక



**నారాయణపేట,డిసెంబర్ 4( నగర నిజం ): నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని రామకృష్ణాయ పల్లి గ్రామానికి చెందిన జెసిబి రాజును ఎన్నుకోవడం జరిగింది.బుధవారం ఎన్నుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

# ప్రజాపాలన విజయెత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో ప్రజా విజయెత్సవాల్లో భాగంగా గొట్లపల్లి గ్రామంలో రూ. 10లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన , ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్. అదేవిదంగా గొట్లపల్లి సమీపంలో తెలంగాణ రాష్ట్ర ఆదర్శస్కూల్, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ద్వారా అందించే ఆహారం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షేడ్ అసంపూర్తిగా ఉన్నట్లు ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యార్థులు.ఎమ్మెల్యే ,కలెక్టర్ మాట్లాడుతూ.. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని త్వరలో పూర్తి చేస్తామని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలోటిపిసిసి దారాసింగ్, తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి, కోట్ పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డీ, పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువజన తాలూకా ఉపాధ్యక్షుడిగా గుండాల అనిల్ కుమార్

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గుండాల అనిల్ కుమార్**



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం షాద్నగర్ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఉపాధ్యక్షుడు గుండాల అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ కార్యకర్తగా సేవలు అందించిన గుండాల అనిల్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో యువజన కాంగ్రెస్ పార్టీ విభాగంలో పోటీ చేయడం జరిగిందని తెలిపారు. తన రాజకీయ ఉన్నతికి సహకరించిన ఎమ్మెల్యే శంకర్ కు గుండాల అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వెంకట్ చారి



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం నందిగామ మండల యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ లో వెంకట్ చారి విజయం సాదించాడు. ఈ సందర్బంగా వెంకట్ చారి మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగా నర్సింహా మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# ప్రజా పాలన విజయెత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పెద్దెముల్ మండలంలో ప్రజా విజయెత్సవాల్లో భాగంగా సిద్దనామాడుగు తండా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకుఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమం లో విజయ్ కుమార్,రవి,గ్రామ ప్రజలు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ మాజీ ఎంపిటీసీ చంద్రపాల్ రెడ్డి కుమారుడు సాకేత్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నందిగామ మండల కేంద్రం మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి కుమారుడు సాకేత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మాల ధారణ ద్వారా ఒక పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టి మానవులను సన్మార్గంలో నడిపించే ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం ఏటా కొనసాగడం గొప్ప విషయం అన్నారు. చెడు మార్గాలు పట్టే యువతలో ఇది ఎంతో మార్పులు తెస్తుందన్నారు.. అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో పుణ్యం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్ స్వామి, బాల్ రెడ్డి, సుదర్శన గౌడ్ స్వామి, లక్ష్మన్ నాయక్ స్వామి, అశోక్ గౌడ్ స్వామి, నర్సింహులు, కె కె కృష్ణ, అక్రమ్, రాములు గౌడ్, కృష్ణ గౌడ్ , రంజిత్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా తాండూరులో భారీ ర్యాలీ

**పాల్గొన్న ప్రజలు ప్రతినిధులు, సంఘాల నాయకులు.**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులకు నిరసన గా తాండూరులో హిందూవులు భారీగా ర్యాలిని నిర్వహించారు.బాంగ్లాదేశ్ లోహిందువుల పై దాడులను అరికట్టాలని బుధవారం తాండూరు హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆద్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు.పట్టణంలోని భద్రేశ్వర దేవాలయ నుంచి ర్యాలీ ప్రారంభమై శాంత్ మహాల్ చౌరస్తా, ఇందిరా చౌరస్తా, నెహ్రు గంజ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో స్వామీజీలపై, హిందువులపై దాడులు చేయడం దారుణమైన చర్య అని అన్నారు. హిందువులపై దాడులకు పాల్పడుతున్న వారి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, కౌన్సిలర్లు అంతారం లలిత, సాహు శ్రీలత, హిందూ ఉత్సవ సమితి, భజరంగ్ దళ్, గీతా సత్సంగ్ సమితి, ఇతర హిందూ సంఘాల నాయకులు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలనాలో భాగంగా విజయోత్సవ ర్యాలి



తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గోట్లపల్లి, హన్మాపూర్,గిర్మాపూర్ ,జయరాం తండా, ఇందూర్ తదితర గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,టి పి సి సి దారాసింగ్, రియాజ్, మహేష్ కుమార్ వెంకటేష్ , చంద్రశేకర్, నరేందర్, సునీల్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన సమీర్ ఇర్షాద్ కు అభినందనలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 4,(నగర నిజం): గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ లో భాగంగా పోటీ చేసి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సమీర్ ఇర్షాద్ . కాంగ్రెస్ పార్టీలో ఇండిపెండెంట్గా పోటీచేసిన సందర్భంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ యువతకు నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.కాంగ్రెస్ పార్టీకి నిరంతరం అలుపెరుగని ఒక యువ కెరటంలా పార్టీ అభ్యున్నత కొరకు పనిచేస్తూ నాయకుల చేత మన్నేలు పొందిన వ్యక్తిగా ఈరోజు అతని గుర్తించి గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన సమీర్ ఇర్షాద్ ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో నియమితులు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన కార్యకర్తను గుర్తుంచి, కాంగ్రెస్ పార్టీ ఒక కన్నతల్లి లాగా చూసుకొని సమాజంలో ఎదుగుదల కొరకు ప్రతినిత్యం కృషి చేస్తుందని అన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఎల్లవేళలా పార్టీ కొరకు పని చేస్తూ మంచి గుర్తింపు తెస్తానని పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను . నాపై నమ్మకంతో నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువతకు,మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను

## తెలంగాణ రాష్ట్ర గజ్వేల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎన్నికైన ఎండి సర్వర్ పాషా( అజార్) , గజ్వేల్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రాజశేఖర్ రెడ్డి







గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 4,(నగర నిజం): గజ్వేల్ పట్నంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర గజ్వేల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో 9186 మెజారిటీతో ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా ఎండి.సర్వర్ పాషా (అజార్), గజ్వేల్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా 2948 ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలుపొందిన సందర్భంగా బాణాసంచాలు కాలుస్తూ సంబరాల్లో ముని అనంతరం అతని సర్వర్ పాషా (అజార్) , గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన సందర్భంగా మమ్మల్ని గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఎండి సర్వర్ పాషా (అజార్ ), రాజశేఖర్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ర్యాలీ తో నిర్వహించి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నర్సారెడ్డి నివాసంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలుగా పోటీచేసిన ఆకాంక్ష రెడ్డి ని కలిసి శు భాకాంక్షలు తెలిపారు, అనంతరం ఆమెను శాలువతో సత్కరించడం జరిగింది. వీరు కాంగ్రెస్ పార్టీకి పని చేసినందుకు యువత నాపై నమ్మకం కలిగి ఉండి మమ్మల్ని గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకునిరంతరం అలుపెరుగని ఒక యువ కెరటంలా పనిచేసి పార్టీ అభ్యున్నత కొరకు పనిచేస్తూ నాయకుల చేత మన్నేలు పొందిన వ్యక్తులగా గుర్తింపు తెచ్చుకుని, తెలంగాణ రాష్ట్ర గజ్వేల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో ఫలితాలు భాగంగా ప్రెసిడెంట్ గా, గజ్వేల్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రాజశేఖర్ రెడ్డి ఎన్నికవ్వడం ఎంతో సంతోషకరమని. ఈ సందర్భంగా ఎండి సర్వర్ పాషా (అజార్) , గజ్వేల్ మండలం యోజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డిలను కాంగ్రెస్ ప్రభుత్వం మాపైన నమ్మకంతో నియమితులు చేయడం ఎంతో ఆనందం కలిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన కార్యకర్తను గుర్తుంచి, కాంగ్రెస్ పార్టీ ఒక కన్నతల్లి లాగా చూసుకొని సమాజంలో ఎదుగుదల కొరకు ప్రతినిత్యం కృషి చేస్తుందని అన్నారు. మాకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఎల్లవేళలా పార్టీ కొరకు పని చేస్తూ మంచి గుర్తింపు తెస్తానని పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను . మాపై నమ్మకంతో మాకు సహకరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ నాయకులు మదీనా మజీద్ అధ్యక్షులు మతిన్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, శివారెడ్డి, జంగం రమేష్ గౌడ్, అజ్గర్, ఇది గాని శివులు, కన్నా యాదవ్, యూనుస్, శ్రావణ్, సురేష్, డప్పు గణేష్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కాల్వ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా 18 మహా పడిపూజ





పెద్ద అంబర్పేట్/పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కళ్లెం బాల్ రెడ్డి గార్డెన్స్ లో 18 మెట్టు గురుస్వామి కాల్వ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బుధవారం నాడు 18వ మహా పడిపూజ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ రాజన్ నంబుద్రి నేతృత్వంలో 18వ మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో అయ్యప్ప ప్రాంగణం అంతా మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ పూజలో ముందుగా గణపతి హెూమం గణపతి పూజ కుమారస్వామి పూజతో పాటు అయ్యప్ప స్వామికి పూజ నిర్వహించి పూలు పండ్లు నూతన వస్త్రాలు నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం అయ్యప్ప పాటలు మాల ధరించిన అయ్యప్ప స్వాములను నృత్యాలతో ఆడుతూ పాడుతూ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. అయ్యప్ప నామస్మరణతో పాటు ఆట పాటలు నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. బ్రహ్మశ్రీ రాజన్ నంబుద్రి మాట్లాడుతూ... 18వ మెట్టు గురుస్వామి కాల్వ సుబ్రహ్మణ్యం ఆహ్వానం మేరకు పెద్ద అంబర్పేట్ లో ఘనంగా అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజ నిర్వహించామని. ఈ పడిపూజ కార్యక్రమంలో గురు స్వాములు , కన్నె స్వాములు, గంటసాములు ,కత్తి సాములు బంధుమిత్రులు పాల్గొన్నారు. 41 ఒక రోజు మండల పూజను నిర్వహిస్తారు. మహా పడిపూజలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతో మనిషికి ప్రశాంతత దొరుకుతుందని అయ్యప్ప స్వామి ఆశీస్సులు వీరి కుటుంబ సభ్యులకి ఉండాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం కన్నె స్వాములు అయ్యప్ప మాల ధరించడం చాలా సంతోషకరమని 41 రోజులు నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని కొలిచి శబరిమల యాత్రకు వెళ్లేవారు తీసుకోవాలనివారు సూచించారు. శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లేవారు ప్లాస్టిక్ వస్తువులు తీసుకువెళ్తే పరిసరాలు కలుషితం అవుతాయని, గురు స్వాముల సూచనల మేరకే శబరిమల యాత్రకు బయలుదేరాలని వారు సూచించారు. అనంతరం కాల్వ సుబ్రహ్మణ్యం గురుస్వామి మాట్లాడుతూ... అయ్యప్ప మాల వేసుకుని 18 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈసారి 18 మహా పడిపూజ నిర్వహించామని ఈ పడిపూజ కార్యక్రమానికి గురు స్వాములు స్వాములకు, స్వామి మాలదారులు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు స్థానిక నాయకులు మండల చుట్టుపక్కల ప్రజలు గురు స్వాములు ,అయ్యప్ప స్వాములు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగోల్ లోని స్నేహపురి కమాన్ వద్ద జేపీ అక్సెసరీస్‌లో వాహనాలకు మన్నికైనా పరికరాలు లభ్యం



నాగోల్/నగర నిజం : నాగోల్ పరిధిలోని స్నేహపురి కమాన్ వద్ద ప్రొప్రైటర్ ప్రీత్ బాటీయా నేతృత్వంలో నూతనంగా ఏర్పాటుచేసిన జేపీ అక్సెసరీస్ లో అన్ని రకాలైన వాహనాలకు మంచి క్వాలిటీ అందుబాటు ధరల్లో మనికైనా పరికరాలను విక్రయిస్తుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ ప్రీత్ భాటియా మాట్లాడుతూ మావద్ద ఆతర్ ఈ స్కూటర్, ఓలా ఎలక్ట్రిక్, విదా పవర్డ్ బై హీరో, బజాజ్ చతక్, కోమకి, ఆంపియర్, క్రైనెటిక్ గ్రీన్, ఒకేనావ జాయ్ ఈ బైక్, టీవీఎస్ ఐ క్యూబ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ కు సంబంధించిన మన్నికైన పరికరాలను మంచి క్వాలిటీ తో అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. మావి మొత్తం మూడు బ్రాంచ్లు ఉన్నాయని,ఇలాగే ప్రజల ఆదరణ ఉంటే మరిన్ని బ్రాంచులు నెలకొల్పి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని వివరాల కొరకు జేపీ యాక్సెస్సోరీస్ అని గూగుల్లో సెర్చ్ చేస్తే వివరాలు తెపిస్తాయని, ఫోన్ ద్వారా తెలుసుకోవాలంటే 9966558848 7207778848 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

## మనసురాబాద్ చౌరస్తా నుండి కామినేని వెళ్లే దారిలో టికాఫీ బై ఆర్విఐ ఫుడ్స్ ఘనంగా ప్రారంభోత్సవం





మనసురాబాద్/నగర నిజం : మనసురాబాద్ చౌరస్తా నుండి కామినేని వెళ్లే దారిలో మధురం కిచెన్స్ పక్కన ప్రొప్రైటర్లు గాయత్రి విద్యాసాగర్, రామకృష్ణారెడ్డి నేతృత్వంలో నూతనంగా ఏర్పాటుచేసిన టికాఫీ బై ఆర్విఐ ఫుడ్స్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి బుధవారం నాడు ఎంతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ సరికొత్త రుచితో టీ కాఫీలను ఈ పరిసర ప్రాంతాలకు అందుబాటులోకి తెచ్చిన ఈ టికాఫీని అందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద సరికొత్త రుచితో సుచి శుభ్రతతో అందుబాటు ధరల్లో అనుభవజ్ఞులైన సిబ్బందితో టీ కాఫీ, స్నాక్స్, కేక్స్, బబుల్ టీ, మిల్క్ షేక్స్, తిక్ షేక్స్, ఫ్రెష్ ఫ్రూట్ జోసెస్, హెల్త్ డ్రింక్స్ లభిస్తాయని తెలిపారు. మా దగ్గర బబుల్ టి ప్రత్యేకమని అన్నారు. మా సంస్థను నెలకొల్పడం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మహిళా సాధికారతను పెంపొందించడం, మహిళా సిబ్బందిని ఏర్పాటు చేసి మహిళలు ఎలాంటి మొహమాటం లేకుండా ఇక్కడికి వచ్చే విధంగా సౌలభ్యం కల్పించి లేకుండా అసౌకర్యం లేకుండా సీసీ కెమెరా పర్యవేక్షణలో మా సేవలు అందించడమేనని పేర్కొన్నారు. ఇలానే ప్రజల ఆదరణ ఉంటే మరిన్ని బ్రాంచ్లు ఏర్పాటు చేసి మంచి రుచులను అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని వివరాల కొరకు 7619303555 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

## మన్సురాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో నిత్య అన్నదాన సమర్పణ

### బుధవారం నాడు అన్నదాత ప్రభులు టి.శివకుమార్ జ్యోతి,జి.మధుసూదన్ రెడ్డి నర్సింహ్మా దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు



మన్సురాబాద్ /నగరనిజం: మన్సురాబాద్అయ్యప్ప స్వామి దేవాలయంలోప్రసన్న ప్రియఅయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా బుధవారం నాడు అన్నదాత ప్రభులు టి.శివకుమార్ జ్యోతి,జి.మధుసూదన్ రెడ్డి నర్సింహ్మా దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమ శిక్షణ అలవర్చుకోవాలని

### చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి.

### ఘనంగా చైతన్య యూనివర్సిటీ కళాశాలలో ఓరియంటేషన్ డే




మొయినాబాద్ డిసెంబర్ 04 (నగర నిజం)ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు క్రమ శిక్షణ, విజ్ఞానంతో ముందుకు వెళ్లినప్పుడు మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తం రెడ్డి, అడ్మినిస్ట్రేట్ డాక్టర్ సాత్వికరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో గల చైతన్య డిమ్స్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యూనివర్సిటీ కళాశాలలో హెల్త్ సైన్స్ బి ఫార్మసీ, అగ్రికల్చర్ ఫిజియోతెరఫీ, నర్సింగ్ విద్యార్థులకు వైట్ కోర్ట్ అనే పేరుతో ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైతన్య డిమ్ టూబి యూనిర్సిటీ క్యాంపస్ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సాత్వికరెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యా, వైద్యరంగంలో అనుబంధంగా ఈ కోర్సులు కొనసాగుతున్నాయని సూచించారు. విద్యతో పాటు వైద్య రంగం ఎంతో అవసరమన్నారు. మానవత విలువలు పాటిస్తు మెరుగైన వైద్య అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. వైద్య అనుభవ రంగాల్లో పని చేసే వారిని దేవుడితో సమానంగా ఆరాదిస్తార'ని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిచ్చిన వారు అయితే ఆరోగ్య పరంగా డాక్టర్లను వైద్యం చేసిన వారిని ఎన్నటికి మరచిపోలేరని దైవాలుగా ఆరాదిస్తార'ని గుర్తు చేశారు. ఈ కోర్సులకు వృత్తికి ఎంతో విలువ ఉందని తెలియజేశారు. క్రమ శిక్షణ అలవర్చుకోని విద్య, వైద్య రంగాల్లో శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్, డీన్ శంకర్ లింగం, సుందర్రామ్, రాజు, గోపినాథ్, జీవన్ చంద్ర, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అందరూ సమానమే

### మండల అభివృద్ధి అధికారి సంధ్యమండల విద్యాధికారి వెంకటయ్యలు



మొయినాబాద్ డిసెంబర్ 04 (నగర నిజం)నేటి ప్రపంచంలో ప్రజలందరూ సమానమేనని ఒకరు తక్కువ. ఒకరు ఎక్కువ లేదని దైవమిచ్చిన సృష్టిలో అంగవైఖల్యం వికలాంగులుగా ఏర్పడితే దానికి బాధపడాల్సిన అవసరం లేదని మండల అభివృద్ధి అధికారి సంధ్య, మండల విద్యాధికారి వెంకటయ్యలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో గల దివ్యాంగుల పాఠశాలలో హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ అంగవైఖల్యం దివ్యాంగులకు క్రీడల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి సంధ్య, మండల విద్యాధికారి వెంకటయ్యలు పాల్గొని బహుమతులు అంద జేశారు. వారు మాట్లాడుతూ అంగవైఖల్యం ఆటంకం కాదని సూచించారు. సమాజంలో ప్రజలందరూ సమానమేనని దైవం ఇచ్చిన సృష్టిలో అందరూ కలిసిమెలిసి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరు తక్కువ, ఒకరు ఎక్కువ అనేది తేడా లేదని తెలిపారు. ప్రస్తుత సమాజంలో దివ్యంగులు, వికలాంగులు విజ్ఞానవంతులుగా ఎంతో ఎదుగుతున్నారని తెలిపారు. హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అంగవైకల్యం దివ్యాంగులకు క్రీడల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడంతో ఆయనను అభినందించారు. దివ్యాంగులు ఉన్న పిల్లలను తల్లిదండ్రులు ప్రొత్సహించినప్పుడే వారు ఉన్నతంగా ఎదుగుతారని ఉత్సవంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, సుగుణ, కావేరి, కళావతి, రాములు, భాగ్యలక్ష్మి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షునిగా సారా కృష్ణ గౌడ్ నియమాపకం.



కుత్బుల్లాపూర్,డిసెంబర్ 4,(నగర నిజం):కార్మికులకు రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం అని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా హెచ్ఎంటి కార్మిక నాయకుడు సారా కృష్ణ గౌడ్ ను ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కమిటీ నిర్ణయించి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను చేతుల మీదుగా నియమాపక పత్రాన్ని. అందజేశారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను మాట్లాడుతూ కార్మికులకు రక్షణ కల్పించే కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి అని అన్నారు పారిశ్రామిక వాడలో జరుగుతున్న ప్రమాదాలను ఐ ఎన్ టి యు సి ఒక సమగ్ర రిపోర్టు తయారుచేసి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమర్పించనున్నమని ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్.అన్నారు. ప్రతి సంవత్సరం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో కార్మికులు ప్రమాదాలతో మరణిస్తున్నారని యజమాన్య నిర్లక్ష్య%శీ% వలన గత ప్రభుత్వాల బిజెపి టీఆర్ఎస్ వైఖరి వలన కార్మికులు చనిపోతున్నారని అన్నారు ఈనెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. జాతీయ ఆర్గనైజర్ నడిమింటి నాగరాజు. ఐ ఎన్ టి యు సి తెలంగాణ ఉపాధ్యక్షులు సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్ చాంద్ పాషా పాండు గౌడ్ శంకర్ భాను చౌదరి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కులదుహంకార హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం : ఎస్ఎఫ్ఐ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) : కులదుహంకార హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో కులాంతర వివాహం కారణంగా కానిస్టేబుల్ నాగమణిని నరికి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కులవివక్షలతో మనుషులను మనిషే చంపడం సిగ్గు చేటన్నారు. కులాన్ని సృష్టించింది మానవుడే అని ఈ సమాజం మరిపోతుందని తెలిపారు. అజ్ఞానులను చైతన్యం చేయాలని కోరారు. కులదుహంకారంతో విర్రవీగే వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్నందుకు హత్యలు చేయడం దారుణమన్నారు. కులాంతర వివాహం చేసుకున్న కారణంగా సొంత అక్కనే కడతేర్చిన తమ్ముడుపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రణయ్, వరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7న ఆటో టాక్సీ డ్రైవర్ సమస్యల పరిష్కారానికై బంద్ ను జయప్రదం చేయండి.



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4,( నగర నిజం): ఆటో టాక్సీ, డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికై ఈనెల 7న ఒకరోజు బందును జయప్రదం చేయాలని సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరించారు.డిసెంబర్ 7న ఒకరోజు ఆటో బ్యాక్ వ్యాన్ రాష్ట్రవ్యాప్త బంధు సందర్భంగా సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈఎస్ఐ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో ట్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో క్యాబ్ డ్రైవర్లు ఒకరోజు రాష్ట్ర వ్యాప్త బందును విజయవంతం చేసి తమ డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కు వేలాదిగా తరలి రావాలని గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఆటో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పట్టించుకోకపోవడం వలన ఆటో క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురైనారు ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో క్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే సంవత్సరానికి 12000 ఇస్తామని ప్రకటించడం జరిగింది అదేవిధంగా ఆటో మోటారు రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది అయినా ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ జీవనోపాధిపై పెద్ద దెబ్బ తగిలింది నష్టపోయిన డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రవాణాశాఖ మంత్రి పలు సందర్భాలలో చెప్పడం జరిగినది అయినా గత 12 నెలలు గడుస్తున్న ఆదుకున్న దాఖలాలు లేవు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బ తినడం వలన చాలామంది డ్రైవర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు నష్టపోయిన డ్రైవర్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి నష్టపోయిన డ్రైవర్ల పక్షాన ఆటో సంఘాలు అనేకమైన ధర్మాలు ఆందోళనలు చేయడం జరిగినది హైదరాబాద్ నగరంలో గత 11 సంవత్సరాల నుండి పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది ఈ మీటర్ చార్జీలు పెంచకపోవడం వలన డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో మీటర్ చార్జీలు పెంచాలి గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలి. ఓలా ఉబర్ రాపిడో ద్వారా అక్రమంగా నడిపిస్తున్న టూవీలర్లను నిషేధించాలి ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి యాక్సిడెంట్ బీమాను 10 లక్షల కు పెంచి సాధారణ మరణాలకు వర్తింప చేయాలి50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్లు కనీసం 5000 ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలి రాష్ట్రంలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం టాక్సీ వాహనాలకు యూనిఫామ్ నిర్ధారణ చేయాలని ఈనెల ఏడో తారీఖున తలపెట్టిన ఆటో బందును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఎస్కే ఖలీల్ ,వినయ్ సద్దాం, శ్రీనివాస్, యూనిస్ సయ్యద్ మహారాజ్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందూలపై జరుగుతున్న మరణ హెూమం ఆపండి




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4,(నగర నిజం): బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హింస ను వెంటనే ఉపసంహరించుకోవాలని హింసకు వ్యతిరేకంగా నగరంలోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన సభలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ బిజెపి నాయకులు. అనంతరం ప్ల కార్డులు పట్టుకొని బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న మరణ హెూమం వెంటనే పాపలన్నారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న హింసకు ముగింపు పలకాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో. కార్పొరేటర్ రావుల శేషగిరి.నల్ల జై శంకర్ గౌడ్.పులి బలరాం.రమేష్. పాపయ్య.గిరి వర్ధన్ రెడ్డి. సాయినాథ్ నేత. తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు"



రంగారెడ్డి జిల్లా/నగరనిజం: "ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు"లో భాగంగా బుధవారం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్ లో తెలంగాణ అటవీ శాఖ నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఫారెస్ట్ అండ్ ఎకో టూరిజం డెవలప్ మెంట్ కార్యాలయమునకు శంకుస్థాపన చేశారు. కొత్తగూడెం – పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్ లను వర్చువల్ గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వృక్ష పరిచయ క్షేత్రమును ప్రారంభం చేశారు. వర్చువల్ గా వైల్డ్ లైఫ్ సఫారీ ప్రారంభించారు. ఎఆర్ విఆర్ బిల్డింగ్ ను ప్రారంభం చేశారు. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ నూతన వాహనాలను ప్రారంభించారు. అంతకుముందు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బ్యాటరీ వాహనంలో బొటానికల్ గార్డెన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా శాశ్వత అటవీ యాజమాన్యం సమాజ శ్రేయస్సు మరియు ఎకో % టూరిజం రంగంలో అగ్రగామిగా ఎదిగిందని, ఫారెస్ట్ మేనేజ్మెంట్ సర్కిలుకు ఏటా 3 కోట్ల రూపాయల అదనపు ఆదాయం వస్తుందని అన్నారు. మౌళిక సదుపాయాలలో భాగంగా 12 కోట్ల వ్యయంతో కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి, ఖాగజ్ నగర్ లలో 17 నూతన భవనాలను నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్లాంటేషన్ నిర్వహణ కోసం 8 కొత్త వాహనాలను కొనుగోలు చేయటం జరిగిందని అన్నారు. ప్రాంతంలో యూకలిప్టస్, సీతాఫలం, రోజ్ వుడ్, శాండిల్ వుడ్, ప్లాంటేషన్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నేడు అటవీశాఖ దినోత్సవం బొటానికల్ గార్డెన్ లో గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టామని, వీటితోపాటు అటవీశాఖ భవనాలు ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు.

# చెరువుకు రంధ్రం వృధాగా పోతున్న నీరు

### అధికారులు పట్టించుకోవట్లేదంటున్న రైతులు





మహేశ్వరం డిసెంబర్ 04 (నగరనిజం) :చెరువుకు రంధ్రం పడి నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని పులిమామిడి రైతులు ఆరోపిస్తున్నారు, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో ఉన్నటువంటి సౌడమ్మ కుంట చెరువు గ్రామంలో ఉన్న పశువులకు దాహం తీర్చడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అలాగే చెరువు చుట్టుపక్కల ఉన్నటువంటి బోర్లకు సైతం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది, చెరువుకు అలుగు శిథిలావస్థకు చేరడంతో కింద రంధ్రాలు పడి నీరు వృధాగా పోతున్న అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, గత మూడు నెలల క్రితం సైతం ఇదే చెరువుకు రంధ్రం పడి నీరు వృధాగా పోతుంటే రైతులే ఆ రంధ్రాన్ని మూసి వేసుకున్నారు, అదే చెరువుకు మళ్ళీ రంధ్రం పడి భారీగా నీరు వృధాగా పోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి వృధాగా పోతున్న నీటిని అరికట్టాలని పులిమామిడి రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



**చౌడమ్మ కుంట చెరువు అలుగు శిథిలావస్థకు చేరడంతో నిత్యం నీళ్ళు వృధాగా పోతున్నాయి గత మూడు నెలల క్రితం సైతం ఇలాగే రంధ్రాలు పడి నీరు వృధాగా పోతుంటే రైతులమే ఆ రంధ్రాలను మూసి వేసుకున్నాము, మళ్లీ గత 15 రోజుల నుండి అలుగుకు రంధ్రం పడి నీరు వృధాగా పోతున్నాయి, వేసవి కాలంలో పశు వులకు నీళ్లు దొరికేది ఇదే చెరువులో పశువులకు ఇబ్బంది లేకుండా అధికారులు స్పందించి అలుగుకు మరమ్మతులు చేయించాలి లేదంటే ఇరిగేషన్ ఆఫీస్ ముందు పులి మామిడి రైతులంతా కలిసి ధర్నా నిర్వహిస్తాం.**

**బట్టు ఆంజనేయులు
పులిమామిడి రైతు**

**సౌడమ్మ కుంట చెరువు సమస్య మా దృష్టికి వచ్చింది నీరు లీకేజీ అవడం వాస్తవమే గతంలోనూ నీరు లీకవ్వడం వల్ల సెక్రెటరీ తో చెప్పి మరమత్తులు చేయించాము, చెరువులో నీరు పెద్ద మొత్తంలో ఉండడం వల్ల మరమ్మతులు చేయడం ఇబ్బందికరంగా మారింది చెరువులో నీరు తగ్గెంతవరకు సాధారణ మరమ్మతులు నిర్వహించి నీరు పెద్ద మొత్తంలో తగ్గిన తర్వాత అలుగుకు లీకేజీలు లేకుండా పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహిస్తాం.**

**ఎం కే, అభీబుద్దిన్, ఇరిగేషన్ అధికారి, కందుకూరు మండల్**

# నేటికి ఆశాలకు డబ్బులు చెల్లించలేదు

### పెండింగ్ డబ్బులు చెల్లించాకే కొత్త సర్వేలు చేయించాలి

### ఆశా యూనియన్ అధ్యక్షురాలు కవిత



మహేశ్వరం డిసెంబర్ 04 (నగరనిజం) :ఆశా కార్యకర్తలకు లేప్రసి పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆశ యూనియన్ అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లాలోని ఆశా కార్యకర్తలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సర్వే చేయాలని ఆశాలకు జిల్లా అధికారులు చెప్తున్నారన్నారు, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని వారు అన్నారు, సంవత్సరాల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ఇప్పుడు మళ్లీ కొత్తగా లెప్రసీ సర్వే చేయాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆరోపించారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లు చెల్లించి ఆశలను ఆర్థికంగా ఆదుకోవాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత జిల్లా నాయకులు ఏర్పుల శేఖర్ ,బాలరాజ్, పెంటయ్య, రంగనాయకులు, సరస్వతి ,రాధిక, భాగ్య, శ్రీలత సుజాత ,నిర్మల, కమల, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ట్రెక్కింగ్

**పోచారం అభయారణ్యంలో విద్యార్థులకు అవగాహన
డీఎఫ్ఓ ఎం. జోజీ.**





మెదక్ బ్యూరో/ నగర నిజం: మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో డీఎఫ్ఓ ఎం. జోజీ ఆధ్వర్యంలో బుధవారంఇంజనీరింగ్ విద్యార్థులు ట్రెక్కింగ్ నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో నాలుగో రోజులో భాగంగా బీవీఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, అక్షర పాఠశాల విద్యార్థులతో సైక్లింగ్, ట్రెక్కింగ్ నిర్వహించారు.నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, నర్సాపూర్ రేంజ్ సిబ్బంది సమక్షంలో అటవీ ప్రాంతం, ఇతర అటవీ కార్యకలాపాలలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, మంటల నివారణ ప్రాముఖ్యత గురించి వివరించారు. పోచారం డిబిసిలో...లివన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం –2024 సందర్భంగా మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, పక్షుల పరిశీలన, వనదర్శిని, డిజిటల్ ఆవిష్కరణల గురించి వివరించారు.ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ జోజి మాట్లాడుతూ ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకల్లో బాగంగా నేడు అటవీశాఖ శాఖ కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజాపాలన .. ప్రజా విజయోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 9వ తేది వరకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో . ఎఫ్ఆర్ఓ ఏ.మనోజ్ కుమార్, ఎఫ్ఎస్ఓ ఎ.స్రవంతి, బీట్ ఆఫీసర్లు రాము, ప్రియాంక, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# దండుపల్లి, రామయపల్లి పెద్ద చెరువు ఎఫ్ టీ ఎల్ భూములలో అక్రమ కట్టడాలు

**హెచ్ఎండిఏ పర్మిషన్ లేకున్నా విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు.. చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు.**



మెదక్ బ్యూరో /నగర నిజం : మనోహరాబాద్ : వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని రామయ్యపల్లి పెద్ద చెరువుకు అనుకోనున్నటువంటి , దండుపల్లి శివారులో అశోక్ జెన్ వెంచర్ కు రామయపల్లి పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ నీరు వెంచర్ లోకి రావడం జరుగుతుంది. దండ్నుపల్లి ప్రైవేట్ వెంచర్నోకు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని దండుపల్లి సెక్రెటరీ మీడియాతో తెలిపారు. పూర్తిగా రామయ్యపల్లి పెద్ద చెరువు కట్ట ఎఫ్ టి ఎల్ కింద ఉన్నప్పటికీ ఎవరైనా కాయకష్టం చేసుకుని ప్లాట్ కొని ఇల్లు కడితే ఇల్లు చెరువులో కొట్టుకోకపోవడం జరుగుతుందని పలువురు ప్రజలు మీడియాతో వాపోయారు. ఇరిగేషన్ అధికారులకు రామయపల్లి ఎఫ్ టి ఎల్ ప్రైవేట్ వెంచర్ గురించి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు .బఫర్ జోన్ లో వెంచర్ నిర్మిస్తే ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంపై చాలా విమర్శలు వస్తున్నాయి. హెచ్ఎండిఏ పరిధిలోని బఫర్ జోన్ ఉన్నప్పటికీ అక్రమ కట్టడాలు వెలుస్తూనే ఉన్నాయని హైదరాబాద్లో చెరువులు బఫర్ జోన్లు కబ్జా చేసి అక్రమ కట్టడాలు కట్టిన వాటిని హైడ్రాధికారులు ధ్వంసం చేయడం జరుగుతుందని, ఇక్కడ కూడా మనోహరాబాద్ మండలంలో నాళాలు, చెరువులు కబ్జా చేసి అక్రమ కట్టడాలు కడితే వాటిని ధ్వంసం చేయాలని ప్రజలు మీడియాతో వాపోయారు.

# మెదక్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ సపరేటు. ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడు.

**జాతీయ రహదారిపై దాబా హెూటల్లు, హెూటలలో మామూలు వసూల్ , ప్రజల ప్రాణాలకు రక్షణ కరువు**
**మెదక్ జిల్లాలో జాడ లేని ఫుడ్ ఇన్స్పెక్టర్ , ప్రజల ప్రాణాలుకు భద్రత కల్పించేదెవరు.**
**విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ పై జిల్లా కలెక్టర్ ఎంక్వయిరీ నిర్వహించాలి.**








మెదక్ బ్యూరో / నగర నిజం: జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారికి పలుమార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడం శోచనీయం. ఇది ఇలా ఉంటే ఫుడ్ సేఫ్టీ అధికారి ఉద్యోగం చేస్తున్నాడా లేక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారుల టిఫిన్ బాక్సులు మోస్తున్నాడా అని. పలు అనుమానాలు దారితీస్తున్నాయి . నెల నెలకు దాబా, హెూటల్ యజమానుల నుంచి బ్యాంకు అకౌంట్ కు తన వంతు వాటా అందుతుందని పలువురు విమర్శిస్తున్నారు. మంగళవారం మనోహరాబాద్ లో చిన్న పిల్లలు తింటున్నటువంటి కురికిరిలో విష పదార్థాలు నాణ్యతలేని కురుకురే ప్యాకెట్లను సీజ్ చేసిన రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ స్టీమ్ లు. మరి జిల్లాలో కొన్ని రోజుల కిందట తూప్రాన్ లో ఒక మండి బిర్యానీలో సుమారు 30 మందికి పైగా అస్వస్థత గురై ప్రాణాపాయ స్థితిలో కొందరు బయటపడ్డ సంగతి అందరికి తెలిసిందే, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తూతూ మంత్రంగా వచ్చి చేతులు దులుపుకొని వెళ్లిపోయిన సంగతి తెలిసిందే,అసలు జిల్లాలో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ నిర్వహిస్తున్నాడా లేదా అని జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర టాస్కోర్స్ స్టీమ్లు ఎంక్వయిరీ నిర్వహించి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు మీడియాతో వాపోయారు.

# ఎస్ఎస్ ఈకో మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాలతో ఇంధన లాభం

**భవిష్యత్తులో ప్రతి ఇంటికి ఎలక్ట్రిక్ వాహనాలు తప్పనిసరి**
**ప్రతి ఒక్కరూ స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలి**
**ఎస్ఎస్ ఈకో మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సంగీత**
**ఉద్యమంలా కొనసాగుతున్న ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం**
**ఇబ్రహీంపట్నంలో ఎస్ఎస్ ఈకో మోటార్స్ షోరూం ప్రారంభం**





ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) : ఎస్ఎస్ ఈకో మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో ఇంధన లాభం అని ఎస్ఎస్ ఈకో మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సంగీత అన్నారు. భవిష్యత్తులో ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తి జీవనంలో ఎలక్ట్రిక్ వాహనాలు ఒక భాగం అవుతాయని అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మంచాల్ రోడ్డులో మస్కు మోహన్, మంద యాదగిరిలు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ఈకో మోటార్స్ షోరూమ్ ను ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పి.సంగీత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ప్రతి ఒక్కరికి తప్పనిసరి అవుతుందన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలను రెండు మూడు గంటలు విద్యుత్ వినియోగంతో రీచార్జ్ చేసుకొని ఆయా వాహనాల స్థితిని బట్టి 100 నుండి 250 కిలోమీటర్లు ఎటువంటి శబ్ద వాయు కాలుష్యం లేకుండా ప్రయాణించవచ్చని తెలిపారు. ఇప్పటికే దేశంలోని వాహనాల తయారీ సంస్థలన్ని ఎలక్ట్రిక్ వాహనాల తయారీ వైపు మొగ్గు చూపుతున్నాయన్నారు. ప్రస్తుతం ఎస్ఎస్ ఇకో మోటార్స్ వినియోగం ఉద్యమంలా కొనసాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలకు గొప్ప అవకాశం అని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వయం కృషితో ఎదిగి నలుగురికి ఉపాధిని చూపాలని అన్నారు. స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని సూచించారు. యువతను ఆకర్షించడానికి అత్యాధునిక టెక్నాలజీతో ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ జి.వెంకట్, నిర్వాహకులు మస్కు మోహన్, మంద యాదగిరి, సీపీఐ(ఎం)నాయకులు సీఎచ్.జంగయ్య, అలంపల్లి జంగయ్య, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

**ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ సఫలం**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**మహిళలకు రూ.1 కోటి రుణాల చెక్కు అందజేత**




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) : మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. డ్వాక్రా గ్రూపులలో ప్రతి ఒక్క మహిళా లక్షాధికారులవ్వాలని అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మెప్మా ఎస్ఏచ్జీ డ్వాక్రా గ్రూపులకు రూ.1 కోటి రూపాయల రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో నియోజవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి డ్వాక్రా మహిళా లక్షాధికారులవ్వాలని, అందుకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలమైందన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ సంవత్సర కాలంలో నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి పథకం కింద 977 మంది లబ్ధిదారులకు 9 కోట్ల 77 లక్షల 80 వేల 460 రూపాయలను అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 892 మందికి 6 కోట్ల 78 వేల రూపాయలను అందజేసినట్లు వివరించారు. రాబోయే కాలంలో సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందూ, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీష్ యాదవ్, కమిషనర్ రవీంద్రసాగర్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు శేకర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఏఎంసీ డైరెక్టర్‌గా బి.రాఘవేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కప్పపహడ్ గ్రామానికి చెందిన బూడిద రాఘవేంద్ ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఏఎంసీ డైరెక్టర్ బూడిద రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేస్తానన్నారు. రైతుల అభ్యున్నతి కోసం శ్రమిస్తానన్నారు. రైతుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని అన్నారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు. పాలకవర్గ సభ్యులతో కలిసి సమిష్టిగా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఏఎంసీ డైరెక్టర్ గా కట్టబెట్టిన పదవికి న్యాయం చేస్తానన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ం

# కులాంతర వివాహాలకు రక్షణ చట్టం తేవాలి

**నాగమణి భర్త శ్రీకాంత్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**
**కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు**
**కానిస్టేబుల్ నాగమణి కుటుంబ సభ్యులకు కేవీపీఎస్ పరామర్శ**
**ఇబ్రహీంపట్నంలో రౌండ్ టేబుల్ సమావేశం**




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) : కులాంతర,మతాంతర వివాహాలకు ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ నాగమణిది ఆస్తీ గొడవ కాదని, కుల దుహంకార హత్యని అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో నాగమణి కులదూహంకార హత్యను తీవ్రంగా ఖండిస్తూ కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ... కానిస్టేబుల్ నాగమణిది ఆస్తీ గొడవ కాదని, కుల దుహంకార హత్యేనని అన్నారు. కుల నిర్మూలనే లక్ష్యంగా బలమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే నాగమణి హత్యను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. నాగమణి హత్య కేసును తప్పుదారి పట్టించేందుకు కొన్ని అరాచక శక్తులు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. కుల దుహంకార హత్యగా కాకుండా ఆస్తీ తగాదాల హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేవలం దళిత వర్గానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకోవడమే నాగమణి చేసిన తప్పా అని ప్రశ్నించారు. నాగమణి హత్య గురించి మతతత్వ పార్టీలు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కులం, మతం కంటే మానవత్వం ముఖ్యమనే ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కులాంతర వివాహాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కులాంతర,మతాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందించాలన్నారు. నాగమణి భర్త శ్రీకాంత్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. నాగమణి పేరుమీద ఉన్న ఎకరా భూమిని వెంటనే శ్రీకాంత్ కు విరాసత్ చేయాలన్నారు. ఇలాంటి హత్యలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. హత్య చేసిన నింధితుడిని, సహకరించిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే రాయపోల్ గ్రామంలో నాగమణి సంతాప సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో అన్ని రాజకీయపార్టీలతో పాటు, కుల సంఘాలు, బీసీ సంఘాలు రావాలని, నాగమణికి అండగా నిలవాలన్నారు. అనంతరం రాయపోల్ గ్రామంలోని నాగమణి కుటుంబాన్ని నాయకులు పరామర్శించి కేవీపీఎస్ సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వహీద్, సీఐటీయూ నాయకులు కిషన్, తులసిగారి నర్సింహ, ఐద్వా నాయకులు సుమలత, విజయమ్మ, మస్కు అరుణ, కేవీపీఎస్ నాయకులు ప్రకాష్ కారత్, సామెల్, అలంపల్లి నర్సింహ, మాల మహానాడు నాయకులు కృష్ణయ్య, మారయ్య, పూసల సంఘం నాయకులు పురుషోత్తం, రచయితల సంఘం నాయకులు సత్తయ్య, బీఎస్పీ నాయకులు రఘుపతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కందుకూరి జగన్, ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర్, తరంగ్, చరణ్, శ్రీకాంత్, డివైఎఫ్ఐ నాయకులు రాజు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకం

## ఏఎంసీ చైర్మన్‌గా కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ గా మంకాల కరుణాకర్





ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఎట్టకేలకు నియమించింది. ఈ మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు అధికారికంగా జారీచేసింది. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఇబ్రహీంపట్నంకు చెందిన కంబాలపల్లి గురునాథ్ రెడ్డిని నియమించగా వైస్ చైర్మన్ గా రాయపోల్ గ్రామానికి చెందిన మంకాల కరుణాకర్ కు అవకాశం కల్పించింది. వారితో పాటు మొత్తం 16 మంది డైరెక్టర్లను నియమించింది. డైరెక్టర్లుగా తుమ్మటి శ్రీశైలం, సుబ్బూరు మల్లిక, కనమోని లింగస్వామి, మొద్దు కరుణాకర్ రెడ్డి, దొంతరమోని రాజు, తాళ్ళ మహేష్, కొర్ర పాండు, సాతిరి ఎల్లయ్య, గులాం అక్బర్, మస్కు నర్సింహ, నెల్లి శివకుమార్, బూడిద రాఘవేందర్ లను నియమించింది. వీటితో పాటుగా ఉప్పరిగుడ సహకార సంఘం చైర్మన్ ఏదుళ్ళ పాండురంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్ వ్యవసాయ అధికారి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి డైరెక్టర్లుగా నియమించారు. నూతన పాలకవర్గ సభ్యులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం చేయనుంది.

# 'బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి '

## బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య

## ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల బాలికలకు టీ షర్ట్స్ అందజేత




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఇబ్రహీంపట్నం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం తం సొంత ఖర్చులతో టీ – షర్ట్స్ ( స్పోర్ట్స్ డ్రస్) లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య మాట్లాడుతూ...బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆడపిల్లలు అధైర్య పడకుండా ధైర్యాన్నిచ్చే కరాటే, కుంగ్ ఫు, కబడ్డీ లాంటి వివిధ క్రీడల్లో ముందుండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నతంగా చదవాలని కోరారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుకూలంగా నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని, ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు లక్ష్య సాధనలో నిమగ్నం కావాలన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా బాలికలు పోటీపడాలన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యం అన్నారు. క్రీడలను చదువులో సగభాగం చేసుకోవాలన్నారు. క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు దృఢంగా మారడంతో పాటు ఆలోచన ధోరణి కూడా మారుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైతం రాణించాలనే ఆలోచనతో తమ సొంత ఖర్చులతో విద్యార్థినులకు టీ షర్ట్స్ అందజేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో కూడా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువులోనూ, క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల పీఈటీ సుశీల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొహెడ ప్రాంతంలో అంతర్జాతీయ మార్కెట్ ఏర్పాటుకై ప్రకటన చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, వర్తకులతో కలిసి పాలబిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం



**రంగారెడ్డి / నగరనిజం :** కొహెడ ప్రాంతంలో అంతర్జాతీయ మార్కెట్ ఏర్పాటుకై ప్రకటన చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, వర్తకులతో కలిసి పాలబిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం రైతు పక్షపాతి మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి రైతాంగం తరపున ధన్యవాదములు..కొహెడ లో పండ్ల మార్కెట్ ను అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేస్తాం......గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.ఇబ్రహీంపట్నం నియోజికవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడ రెవెన్యూ పరిధిలో దాదాపు 250 ఎకరాలలో 2000 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ (పండ్లు.. కూరగాయలు...డైరీ ఉత్పత్తులు) ఏర్పాటు చేస్తున్నట్లు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రకటించడం పట్ల గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మరియు రైతులు వర్తకులు పెద్ద ఎత్తున బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలబిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ....కొహెడ ప్రాంతంలో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేసినందుకు ఈ ప్రాంత ప్రజలు రైతులు వర్తకులు ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉంటామని అన్నారు.గత ప్రభుత్వం మార్కెట్ ఏర్పాటు చేస్తామని కాలాయపన చేసి రైతులను వర్తకులను మోసం చేసిందని..కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో అధునాతన మార్కెట్ నిర్మిస్తామని అన్నారు.మన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మార్కెట్ ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.రైతులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వం దే అన్నారు.%దీ=ా% పార్టీ ని బొందపెట్టి ఒక సంవత్సరం అయ్యిందని...కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యాడని...కేటీఆర్..హరీష్ రావు డ్రామా కంపెనీ మొదలు పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు..వీరికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టిన బుద్ధి రాలేదని అన్నారు.వీరి అడ్రస్ గల్లంతు కావడం కాయమని అన్నారు.పాలకవర్గం మరియు వర్తకులు రైతులు ప్రజలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి...వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ ,బాస్కర చారిమార్కెట్ డైరక్టర్లు బండి మధుసూదన్ రావు..జైపాల్ రెడ్డి ..అంజయ్య...రఘుపతిరెడగణేష్ నాయక్ నరసింహ..నవరాజ్ గోవర్ధన్ రెడ్డి..వెంకట్ గుప్తా ఇబ్రహీం.. పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

NN NEWS
నగరనిజం

NN NEWS
నగర నిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE